విజయ స్టోర్స్
58, టంకసాలవీధి, మద్రాసు-3
మేము అల్యూమినియము, స్టెయిన్ లెస్‌స్టీలు ఎనామిల్ పాత్ర సామగ్రి అన్ని రకములలో శ్రేష్ఠమైనవి. టోకుగాను, చిల్లరగాను, వరవమైన ధరలకు నష్టయి చేయగలమని ప్రకటింప మిక్కిలి సంతసించుచున్నాము. ఒక దఫా తప్పక రండి!

Reg. No. B 1118 (సంపుటం 46 సంచిక 318)

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

గురువారం 18-2-1960 THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

కుష్ఠు సమస్త మేహవ్యాధులకు
మొదటినెలలోనే 40% నివారణ!
బాధ్యతకు కూడ గ్యారంటీ!!!
మాలెప్పిన్ అమోఘఔషధం
వివరములకు:- గ్రంథి రఘురామగుప్త, అమర జ్యోతి ప్రొడక్ట్స్, మార్కాపురము. - కర్నూలు జిల్లా.

రైల్వేల్లో సరుకురవాణా రేట్లు రు 1కి 5 నయాపైసలు హెచ్చింపు

ఏప్రిల్ 1 నుంచీ అమలు: 14 కోట్లు అదనపురాబడి: బడ్జెట్ ప్రతిపాదిస్తూ రైల్వేమంత్రి వెల్లడి

ప్రయాణికుల ఛార్జీలలో మార్పు ఉండదు: సిబ్బంది జీతాలు పెంచడానికి 20 కోట్లు ప్రత్యేకింపు

శ్రీశైలం డాం ఎత్తు పెంచరు

హైదరాబాద్, ఫిబ్రవరి 17: పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఇవాళ శాసనసభలో శ్రీ కె. విజయభాస్కరరెడ్డికి కర్నూలు జిల్లా, తుంగభద్ర పంటెనకు ప్రమాదం సంభవించే అవకాశమున్నదా అని శ్రీశైలం డాము ఎత్తును 885 అడుగులకు మించి పెంచకూడదని రాష్ట్ర ప్రభుత్వం చేసిన సూచనను గౌరవించి పంపుం అంగీకరించినట్లు తెలియజేశారు.

అదేవిధంగా మరొక ప్రశ్నకు సమాధానంగా పిడిక్కేశ్వరం డాము ఎత్తును పెంచే ఆలోచన లేదని మంత్రి అన్నారు.

తుది ఉపప్రశ్నకు సమాధానం ఇస్తూ శ్రీశైలం ప్రాజెక్టు అనులు జరుగకపోవడంవల్ల పిడిక్కేశ్వరం ప్రాజెక్టు పరిమింపబడినదేమో చెప్పే స్థితిలో [illegible] చెప్పారు.

[illegible] ఫిబ్రవరి 16: లడాఖ్‌లో [illegible] పోలీసు [illegible] కాపలా, [illegible] కుటుంబాలకి [illegible] రూపాయలచొప్పున కాశ్మీర్ ప్రభుత్వం నిధులు ఇస్తుంది.

57.27 కోట్లు జనరల్ రెవెన్యూ ఖాతాకు ఇవ్వగా $18\frac{1}{2}$ కోట్లు నికరంగా మిగులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17: నేడు లోక్‌సభలో రైల్వే శాఖామంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ 1960-61 సంవత్సరానికి రైల్వేబడ్జెట్‌ను, అంచనాలను ప్రతిపాదిస్తూ యీ ఏప్రిల్ ఒకటవతేదీనుంచి సరుకుల రవాణాపైన, బొగ్గు రవాణాపైన రూపాయికి ఐదు నయాపైసల అదనపు ఛార్జీ విధించగలమని, ఖనిజాల ఎగుమతికి, రైల్వే, తపాలాశాఖ, సైనికశాఖలవస్తువులరవాణాకు ఈ హెచ్చింపు వర్తించదని వెల్లడించారు. ఇందువల్ల 14 కోట్ల రూపాయల అదనపు ఆదాయంపుండగలదని ఆయన అంచనా వేశారు.

అయితే రైల్వేప్రయాణం రేట్లలో మార్పు ఏమీ వుండదు.

బడ్జెటులో పేర్కొన్న ఆయ వ్యయాలన్నీ చూడగా వచ్చే ఆర్థికసంవత్సరంలో మొత్తం మిగులు 75 కోట్ల 70 లక్షల రూపాయలు వుండగలదని, జనరల్ రెవిన్యూల డివిడెండ్ కింద 57 కోట్ల 27 లక్షల రూపాయలుపోగా నికరం మిగులు 18 కోట్ల 43 లక్షల రూపాయలు వుండగలదని అంచనా వేశారు.

ఖర్చులు పోను అభివృద్ధి నిధికి నాలుగున్నర కోట్ల రూపాయలు వుండవచ్చునని రైల్వే మంత్రి తెలియజేశారు.

1960-61లో ప్రయాణాలపై ఆదాయం 125½ కోట్ల రూపాయలు వుండగలదని అంచనా వేశారు. ఈ సంవత్సరపు ఆదాయం గురించి కొత్తగా వేసిన అంచనాకంటె ఇది 142 లక్షల రూపాయలు అధికం.

రైల్వేల నిర్వహణవ్యయం

1960-61 లో రైల్వేల నిర్వహణ వ్యయం 826.90 కోట్లుగా అంచనా వేశారు. ఈ సంవత్సరం నిర్వహణ వ్యయం గురించి కొత్తగా వేసిన అంచనాల కంటె ఇది 34 కోట్ల 98 లక్షల రూపాయలు అధికం. ఇందులో 1959 జూలై ఒకటవతేదీనుంచి 1961 మార్చి 31 వ తేదీవరకు కేంద్ర వేతన నిర్ణాయక సంఘం సిఫారసుల అమలువల్ల అదనంగా అయ్యే వ్యయం 20 కోట్ల 12 లక్షల రూపాయలు, రైల్వే సరుకుల రవాణా రేట్ల విచారణ సంఘం సిఫారసుల వల్ల అదనంగా అయ్యే వ్యయం 8 కోట్ల 12 లక్షల రూపాయలు, రైల్వే ప్రయాణాల రవాణా ఛార్జీల సవరణవల్ల ముందుగా కోరిన వ్యయం కోటిరూపాయలు చేర్చబడినవి.

ప్రయాణాలపై ఆదాయం తగ్గుదల

1958-59 లో రైల్వే ప్రయాణాలపైన, సరుకుల రవాణాపైన మొత్తం ఆదాయం 390 కోట్ల 21 లక్షల రూపాయలని, కొత్త అంచనాలకంటె ఇది 417 లక్షలు తక్కువని శ్రీ జగ్‌జీవన్‌రామ్ చెప్పారు. సరుకులరవాణా తగ్గడం ఇందుకు ముఖ్యకారణమన్నారు. లారీ సర్వీసు పోటీతల్లు గూడ్సు ట్రాఫిక్ గిందని చెప్పారు.

1958-59 లో నికరంమిగులు 407 లక్షల రూపాయలు ఆర్థికం సంవత్సరం వలె అభివృద్ధినిధికి చేర్చామన్నారు.

ద్వితీయ ప్రణాళిక అమలు

ద్వితీయ ప్రణాళికలోని మొదటి నాలుగు సంవత్సరాలలో జరిగిన అభివృద్ధి కృషి గురించి శ్రీ జగ్‌జీవన్‌రామ్ ప్రస్తావించి ఇలా అన్నారు:

"1960 మార్చితో అంతం కాగల నాలుగు సంవత్సరాలలోను, రైల్వేల అభివృద్ధికి ప్రత్యేకించిన మొత్తం నిధి ఫలితం ఉండనవే భావంతో మనకాయ బారిని ఆ విధంగా కోర లేదు. చైనావారితో మన సంబంధాలు ఇప్పుడు ఏ విధంగా ఉంది అందరికీ తెలుసు. అది బాగా దెబ్బతిన్నాయి. అలాంటి ప్రశ్నను వారినుంచి తెలుసుకోగోరటం వల్ల ప్రయోజనం ఉండదు.

శ్రీ ఏ యమ్. తారిఖ్: కొన్ని విదేశీ పత్రికలు విదేశీ పత్రికా రచయితలు ఎవో కొన్ని కట్టుకథలు అల్లి ప్రచరిస్తున్నారు. ప్రభుత్వం ఈ సంగతి గమనించిందా? అలాంటి కట్టు కథలను భారతీ ప్రభుత్వం ఖండించబడ్డదా?

శ్రీ నెహ్రూ: అవి అంతర్యదార్థం కాదని మనకు అనుకున్నప్పటికి ఆ కథలను మన మెట్లా ఖండిచగలం? చిరి అయిన పరిజ్ఞానం లేనిదే వాటిని ఖండించటం సాధ్యం కాదు.

భారతభూభాగంపైచైనా సేనలచే కొత్తగా రోడ్లనిర్మాణం

లోక్‌సభలో ప్రశ్నలు: సరైన సమాచారం లేదని నెహ్రూ జవాబు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17: చైనీయులు ఆక్రమించిన లడఖ్‌లోని భారత భూభాగ మీద చైనా అధికారులు కొన్ని రస్తాలను నిర్మించినట్లు ప్రభుత్వానికి అందిన సమాచారాన్ని బట్టి తెలియవచ్చిందని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ నేడు లోక్‌సభలో వెల్లడించారు.

చైనావారు సింకియాంగ్ నుంచి టిబెట్‌కు రోడ్డు వేశారని కిందటి పనివేళలో కొందరు సభ్యులు చేసిన ప్రకటన లోని యాదార్థాన్ని పరిశీలించటానికి ప్రభుత్వం యత్నించిందా? అని శ్రీ యు. సి. పట్నాయక్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా శ్రీ నెహ్రూ పై విధంగా చెప్పారు.

లడఖ్‌లో సింకియాంగ్ రోడ్డువేసిన తరువాతి భారత గడ్డమీద చైనీయులు మరో ఆరు రస్తాలు నిర్మించారని కిందటి పనివేళలో కొందరు సభ్యులు అన్నారు. ప్రభుత్వం ఈ సంగతి గమనించిందా? అలాంటి కట్టు కథలను భారతీ ప్రభుత్వం ఖండించబడ్డదా?

శ్రీ నెహ్రూ: అవి అంతర్యదార్థం కాదని మనకు అనుకున్నప్పటికి ఆ కథలను మన మెట్లా ఖండిచగలం? చిరి అయిన పరిజ్ఞానం లేనిదే వాటిని ఖండించటం సాధ్యం కాదు.

డా॥ రాంసుభాగ్ సింగ్: లడఖ్‌లో భారత చైనా అధికారుల పాలనలోని ప్రాంతాలు ఎంత దూరంలో ఉన్నాయి? భారతీయ ప్రాంతం, చైనా ప్రాంతం సరసు వ్యాపించి ఉంటే ఆ కొత్త రస్తాలను గుర్తించటం సులభమే.

శ్రీ నెహ్రూ: స్థూలంగా చెప్పాలంటే వాటి మధ్య దూరమే లేదు. ఆ మొత్తం ప్రాంతం, చైనా వైపు గానీ, భారతీయ వైపు గానీ ఎటువైపు ఉన్నప్పటికీ అది స్పష్టంగా కేంద్రాల ద్వారా పరిపాలింపబడుతున్నది.

శ్రీ బ్రజ్ రాజ్ సింగ్: చైనా ప్రాంతంలో గూడా ఇట్లాగే అస్పష్టంగా పరిపాలన జరుగుతున్నదా?

శ్రీ నెహ్రూ: ఉభయత్రా సరి అయిన పరిపాలన లేదు. తనిఖీ కేంద్రాలున్న స్థలాలు మినహా మిగతా ప్రాంతంలో అంతా గొర్రెలకాపరులు అటూ ఇటూ గూడా సంచరిస్తూనే ఉంటారు.

శ్రీ వాజ్‌పేయీ: గస్తీదళాలను పంపరాదని ప్రభుత్వం నిర్ణయించింది. ఆలాంటప్పుడు, చైనీయులు భారతీ భూభాగంలోకి ఇంకా చొచ్చుకొని రావటం లేదని భారతీ ప్రభుత్వానికి నమ్మకం ఏమిటి?

శ్రీ నెహ్రూ: అవతలి వైపునుంచి ఎవరైనా ఆ ప్రాంతం దాటివస్తే భారతీయ తనిఖీ కేంద్రాలకు తెలుస్తుంది.

భాయీ సాబ్

"ఈ కత్తిరింపు లేమిటనేనా నీ ప్రశ్న? పత్రికలలో అచ్చు వేసిన రిపబ్లిక్ దినోత్సవ చిత్రాలన్నీ తీస్తున్నా; కొన్ని టిలో నేనూ కనిపిస్తున్నానులే."

పాక్‌గ్రామాల బదిలీ

అమృతసర్, ఫిబ్రవరి 16: ఇటవల పడిరిన సరిహద్దు ఒప్పందాలను అమలు జరుపుకొనడం విషయమై వివరాలను పరిశీలించేందుకు భారత పాకిస్తాన్ అధికారులు ఈ నెల 24 న లాహోర్ సమావేశం కాబోతున్నారు.

ఈ ఒప్పందం మనపరి [illegible] గ్రామాలు, కొంత వ్యవసాయభూమి భారతదేశానికి బదిలీ అవుతాయి.

గుంటూరు - తాడేపల్లి బ్రాడ్ గేజి నిర్మాణం

వచ్చేఏడు విజయవాడ డివిజన్‌లో పనులకు రు 2 కోట్లు కేటాయింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17: ఈ సంవత్సరం రైల్వే బడ్జెట్‌లో విజయవాడ డివిజన్‌లో కొత్త పనులకు 2 కోట్ల పదిలక్షల రూపాయలు కేటాయించారు. ఇందులో ఈ సంవత్సరం రు 21 లక్షలుమాత్రం ఖర్చుపెడతారు.

పథకాలివి: (1) గుంటూరు తాడేపల్లి మధ్య ప్రత్యేకం బ్రాడ్ గేజ కియం (2) గుంటూరు-తాడేపల్లిమార్గాన్ని గుంటూరు-తెనాలి మార్గాన్ని కలపటం (3) పేజిరిడ్లి-చుందూరులమధ్య కొత్త లైను నిర్మించటం.

ఇదివరకే ప్రారంభమై జరుగుతున్న పనుల్లో కేంద్రరైల్వేలో భాగ్ పేట యార్డు అభివృద్ధికి ఈ సంవత్సరం రు 6 లక్షలు. మెట్టగూడా ఎస్. టి. కాల్వా అభివృద్ధికి రు 8 లక్షలు ఖర్చు పెడతారు.

దక్షిణ రైల్వేలో రాజమండ్రి యార్డు అభివృద్ధికి రు 3 లక్షలు [illegible] - [illegible] మధ్య జంట మార్గం నిర్మాణానికి రు 18 లక్షలు. [illegible] - [illegible] మధ్య దారి బాగుచేయటానికి రు 2 లక్షలు, ఆలమంచి - [illegible] మధ్య జంటమార్గం వేయటానికి రు 89 లక్షలు లెక్కు - ఉలవపాడుల మధ్య జంటమార్గానికి రు 10 లక్షలు. [illegible] - [illegible] మధ్య జంట మార్గానికి 8 లక్షలు ఈ సంవత్సరం కేటాయించారు.

విజయవాడ జంక్షన్ అభివృద్ధికి ఈ సంవత్సరం రు 16 లక్షలు ఖర్చు పెడతారు.

కణిగంటి - గూడూరు సెక్షన్ మధ్య జంట మార్గం వేయటానికి రు 7 లక్షలు, తేవలీ-గూడూరు సెక్షన్‌లో ఉలవపాడు నూరారెడ్డిపాలెం మధ్య జంటమార్గపు నిర్మాణానికి రు 16 లక్షలు, కడవకుదురు-బాపట్లమధ్య జంటమార్గానికి రు 5 లక్షలు కేటాయించారు.

విజయవాడ-గూడూరు సెక్షన్‌లో బాపట్ల-తెనాలి జంక్షనుల మధ్య జంట మార్గం వేయటానికి రు. 21 లక్షలు ఖర్చు పెడతారు.

రాజమండ్రి-పామర్రుకోట, రాజమండ్రి-ద్వారపూడి లైనులలో జంట మార్గం వేయడానికి ఈ సంవత్సరం రు. 8 లక్షలు కేటాయించారు.

గుడివాడ, భీమవరం సెక్షన్‌లో ఖర్చు

గుడివాడ-భీమవరం, విజయవాడ-మచిలీపట్నం సెక్షనును బ్రాడ్ గేజ చేయటానికి ఇంతవరకు రు. 116 లక్షలు ఖర్చు అయినాయి. ఈ సంవత్సరం రు. 57 లక్షలు ఖర్చు పెడతారు. ఇంతవరకు పని గుడివాడ-భీమవరం సెక్షన్‌లో జరుగుతోంది.

విజయవాడ-వాల్తేరు సెక్షన్‌లో రాజమండ్రి-పామర్రుకోట, ద్వారపూడి పామర్రుకోటల మధ్య జంటమార్గం నిర్మాణమునకు ఈ సంవత్సరం రు. 60 లక్షలు కేటాయించారు.

విజయవాడ-మచిలీపట్నం సెక్షనును బ్రాడ్ గేజగా మార్చటానికి ఈ సంవత్సరం బడ్జెటులో రు. 57 లక్షలు కేటాయించారు.

గుంతకల్లు జంక్షన్ దగ్గర మీటరు గేజ యార్డును పునర్నిర్మించడానికి రు. 2 లక్షలు, గుంతకల్లు-నర్సాపురం-పాకాల-కొట్పాడి సెక్షన్‌లో అదనపు సౌకర్యాలు కల్పించడానికి రు 15 లక్షలు, హోస్పేట-గుంతకల్లు-రేణిగుంటల మధ్య మార్గాన్ని బలంచేయటానికి 81 లక్షలు, [illegible] - రేణిగుంట సెక్షన్‌లో పాన్‌ఘాడి, కేపగుంటల మధ్య జంట మార్గం వేయటానికి రు 60 లక్షలు, కేపగుంట - పుత్తూరుల మధ్య జంటమార్గం వేయటానికి రు 11 లక్షలు కేటాయించారు.

విజయవాడలో రైల్వే ఉద్యోగులకు ఇళ్లు కట్టటానికి 5 లక్షలు, గుంతకల్లు దగ్గర కట్టడానికి ఒక లక్ష ఖర్చు పెడతారు.

విజయవగడం-గోపాలపట్నం మధ్య జంటమార్గము వేయటానికి, వాల్తేరు దగ్గర ప్లోరు డివిను అభివృద్ధి పర్చడానికి మొత్తము ఈ సంవత్సరం 180 లక్షల రూపాయలు ఖర్చు పెడుతున్నారు. పలాసా వాల్తేరు సెక్షన్‌లో రైలవంతెన నిర్మాణానికి రు 9 లక్షలు కేటాయించారు.

500 మైళ్ళకు మించిన ప్రయాణం: ఉచితంగా నిద్ర సౌకర్యం

500 మైళ్ళకు మించి ప్రయాణం చేసే మూడవ తరగతి ప్రయాణీకులకు నిద్ర సౌకర్యార్థం దూర ప్రయాణ బండ్లకు కనీసం ఒక పెట్టె వేయాలని, ఈ ప్రయాణీకుల వద్ద అదనపు రుసుం ఏమీ తీసుకోవరాదని దీర్ఘకాలిక లక్ష్యంగా రైల్వేశాఖ నిర్ణయించినట్లు శ్రీ జగ్‌జీవన్‌రామ్ వెల్లడించారు.

ఈ ఆర్థిక సంవత్సరంలో వేతన నిర్ణాయక సంఘం సిఫారసులఅమలు

(5 వ పేజీ చూడుడు)

రైల్వే బడ్జెట్ సంగ్రహరూపం

(కోట్ల రూపాయలు)

	నికరం 1958-59	సవరణఅంచనా 1959-60	బడ్జెట్ అంచనా 1960-61
మొత్తం ఆదాయం	390.21	422.03	464.50
మామూలు నిర్వహణ ఖర్చులు	276.33	291.92	326.90•
చిల్లరమల్లరఖర్చులు	9.45	15.78	16.82
అరుగుతరుగుల మూలనిధికి కేటాయించినది	45.00	45.00	45.00
నిర్మాణమవుతున్న మార్గాలకు పెట్టే ఖర్చు	0 11	0.07	0 08
మొత్తము	330.89	352 77	388 80
నికరం రైల్వేఆదాయం	59 32	69 26	75.70
జనరల్ రెవెన్యూకు ఇచ్చేది	50.39	54 51	57.27
నికరం మిగులు	8.93	14.75	18.43

• (కేంద్ర వేతననంఘ సిఫార్సులప్రకారం 1959 జూలై 1 నుంచి ఉద్యోగుల జీతాలు పెంచడానికి కేటాయించిన రు. 20 కోట్లు ఇందులో చేరివుంది.)



ఓవల్ టైన్

రెడీస్టాకుకుండి "ఓవల్ టైన్" లభించగలదు.

వివరములకు వ్రాయండి:

SURAIYA BROTHERS (PRIVATE) LTD.

85, Ezra St., Calcutta-1.

ఉపయోగించండి! A.A

రాం డ్రెసెస్

సుందరమైన, నవనవమైన దుస్తులు. సరసమైన ధరలు.

తయారు చేయువారు

ఎస్.వి. రాం అండ్ కో

బాలాజీ మార్కెట్, సికింద్రాబాద్

RAM DRESSES

నరసింహ తీర్థం విగ్రహాలు

తిరుపతి దేవస్థానానికి ఇవ్వడానికి అంగీకారం

తిరుపతి, ఫిబ్రవరి 12: అర్చన, యాజమాన్యం హక్కులు తమకు ఉండే మరతుమీద నరసింహ తీర్థం ప్రాంతంలోని విగ్రహాలను తిరుపతి దేవస్థానానికి ఇవ్వడానికి పురపాలక సంఘం అంగీకరించింది. అడిగినప్పుడు విగ్రహాలను తిరుగు వాపసు చెయ్యాలనికూడా పురపాలక సంఘం పెట్టిన షరతులలో ఉన్నది. నరసింహతీర్థం ప్రాంతంలో ఈ విగ్రహాలు ఇప్పుడు ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ పడివున్నవి. వస్తుప్రదర్శన మందిరంలో భద్రంగా అట్టపెట్టడానికి వాటిని తమకు ఇవ్వవలసిందిగా పురపాలక సంఘ ప్రత్యేకాధికారి అంగీకారం తెలిపారు శేషాద్రి.

క్రీడారంగం

జాతీయ హాకీ పోటీలు:

బొంబాయితో సర్వీసెస్ "డ్రా": 2-2 గోలులు

విదర్భపై బెంగాల్ గెలుపు

కలకత్తా, ఫిబ్రవరి 16: రంగస్వామి కప్పుకై జరుగుతున్న జాతీయ హాకీ ఛాంపియనషిప్ పోటీలలో బెంగాల్ విదర్భను 4-0 గోలులతో ఓడించి సెమిఫైనలుకు చేరుకొన్నది. నేడు జరిగిన రెండవ క్వార్టర్ ఫైనలు పోటీలో సర్వీసెస్ బొంబాయితో 2-2 గోలులతో సమవుజ్జీ కాగలిగింది.

బొంబాయి సర్వీసెస్ మ్యాచిలో విజయ నిమిషాలలో సర్వీసెస్ వారు మంచిపట్టు, మరుగుతేరం ప్రదర్శించి ఓటమి నివారించుకొన్నారు. ఆట అసలు కాలంకాగానే రెండు ఎట్లు పెరిరెండు గోలులతో సమంగా వున్నందున ఆటకాలం పొడిగించారు కాని దరిమిలా ఎటూ గోలు కాలేదు.

బొంబాయి మొదటినుంచీ కూడా తమకే విజయం తథ్యమనిపించేటంతటి స్పష్టమైన దర్శనాలు ఇతోధిక శక్తితో విజృంభించి బొంబాయి విజయావకాశాలకు తీవ్రావరోధం కలిగించారు. బొంబాయి సెంటర్ డి మెలో, బ్రటోలు ఆశాధికం కలిగించినప్పటికీ ఇన్ సైడ్ ఫార్వర్డ్‌లు అశోరా, రామదాస్‌లు ప్రతిభావంతంగా ఆడినారు. వీరి రక్షణ శ్రేణిలోని రైట్ హాఫ్ కార్వాలో అందరికంటె ప్రకటనీయంగా ఆడినారు.

సర్వీసెస్ టీములో అందరికంటె గోలీ పక్కిగ లక్ష్మణ్ గుండె నిబ్బరంతో ఆడాడు. రైట్ బ్యాక్ మూర్తి, సెంటర్ ఫార్వర్డ్ జస్వంత్ సింగ్ తక్కిన వారిలో మిక్కిలి ప్రతిభావంతంగా ఆడినారు.

విరామసమయానికి ఎటూ గోలు కాలేదు. ఆటనిమ్మట బొంబాయి ఆటగాళ్ళు అశోరా, రామదాసు తరి ఒక గోలు కొట్టారు, బోటీ మరి పదు నిమిషాలలో యుగియనున్నదనగా కూడా బొంబాయి 2-0 గోలులతో ఆధిక్యం సంపాదించి వున్నది. తదనంతరం ఒక పెనాల్టీ కార్నర్ కలిగింగా మూర్తి (సర్వీసెస్) ఒక గోలు (2 1), ఇంకొక్క నిమిషంలో బోటీకాలం ముగియనున్నదనగా జస్వంత్ సింగ్ (సర్వీసెస్) మరొక గోలు (2.2) చేశారు. బోటీకాలాన్ని పొడిగించినప్పటికీ ఎటూ గోలు కాలేదు.

రెండుటీముల ఆటగాళ్ళ పేర్లిని:

బొంబాయి: ఆర్మ్‌స్ట్రాంగ్, కోవెఫ్, టెంటిల్, కర్వాలో, డి. కోస్టా, పెరుమాళ్, డి. మెలో, అశోరా, బ్రెట్టో, రామదాస్, మస్కెరెన్హాస్.

సర్వీసెస్: లక్ష్మణ్, మూర్తి, కాంతారావు, జేకే ముఖ్, హర్బన్సింగ్, భాస్కర్, డోగ్రా, పీటర్, జస్వంత్ సింగ్, హరిపాల్, భోలా.

బెంగాల్ విదర్భ పోటీలో పోర్టరు (4.0) మూడించినట్టు బెంగాల్ ఆట పల్లెరుపై ఇండియా పాగి పట్టుంది.

రెండుటీముల ఆటగాళ్ళ పేర్లిని:

బెంగాల్: మెండీస్, ఉరుబస్సింగ్, రోడ్రిగస్, క్లాడియస్, జూ, టేరర్, పుడ్డస్, అజ్వార్, సులాదర్సన్ సింగ్, సురేంద్రసింగ్, అక్తార్ అలీ.

విదర్భ: పాండే, రాయులు, మూలే, భుస్దత్తా, శేషప్ప, అశోజ్వాలే, ఫ్రాన్సిస్, లారీపీటర్స్, మహమ్మద్ ఫోస్, జాన్వారియా, పలింగేగ.

చౌకగా మందుల సప్లై

ప్రభుత్వం పూనుకోవాలని శ్రీ పి. వి. జి. రాజు సూచన

హైదరాబాద్, ఫిబ్రవరి 16. ప్రజలకు చౌకగా మందులు సరఫరా చేసే నిమిత్తము ప్రభుత్వమే మందుల తయారీకి, వైద్య పరికరాల ఉత్పత్తికి పూనుకోవాలని ఆంధ్రప్రదేశ్ వైద్యశాఖ మంత్రి శ్రీ పి. వి. జి. రాజు సూచించారు.

ఇవాళ ఉస్మానియా, ఇక్కడ కిడియాలజీ కాంగ్రెసు 14వ వార్షిక సమావేశాలు మందుల ధరలు ప్రజలకు కొనలేనంత ఎక్కువగా ఉంటున్నాయని శ్రీ రాజు తెలిపారు.

మొదటి రెండు ప్రణాళికలలో ఆరోగ్యమునకు తగినంత ప్రాధాన్యం ఇవ్వలేదు. ఆరోగ్య పథకాలకు కేటాయించిన మొత్తాలు అతిస్వల్పముగా వున్నాయి. పరిశ్రమలను ఎక్కువ చేసేందుకు పూనుకున్నాం. ఈ సందర్భంలో ఆహారోగ్యం, ఆనందాన్ని ప్రజలలో పుంటే పని జరుగదు. ఆరోగ్య అవసరాలను గమనిస్తే తప్ప పరిశ్రమలు శీఘ్రంగా పెంపొందవు.

తృతీయ ప్రణాళికలో కనీసం 10% అయినా ఆరోగ్యానికి కేటాయించాలి. అప్పుడు అవసరమైన 15 కోట్లు లభించగలవు. ఈ మొత్తాన్ని డాక్టర్లు పథకంగా వినియోగించి తృతీయ ప్రణాళికాంతమునకు రాష్ట్రమును ఇతర అభ్యుదయ రాష్ట్రములు సమాన స్థాయికి తీసికొని వెళ్ళగలరని ఆశిస్తున్నాను" అని ఆరోగ్యమంత్రి చెప్పారు.

అహ్వాన సంఘాధ్యక్షులు, వైద్యశాఖల డైరెక్టర్ మేజర్ కె. యస్. రావు మహాసభ ప్రతినిధులకు స్వాగతం చెప్పారు.

సాయుధ దళాల ఎథ్లెటిక్ పోటీలు

మిల్ఖాసింగ్ అద్వితీయునిగా నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15: నిన్న నిక్కడ సమాప్తమైన సాయుధ దళాల ఎథ్లెటిక్ పోటీలలో ఈస్టర్న్ కమాండు టీము ఛాంపియన్ షిప్‌ను సాధించింది.

200 మీటర్ల, 400 మీటర్ల పరుగులలో కొత్త ఆసియా ప్రమాణం సాధించిన జమేదార్ మిల్ఖాసింగ్‌ను అద్వితీయుడైన ఎథ్లెట్‌గా నిర్ణయించి హెల్మెట్ అవార్డు బహూకరించారు.

రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ విజేతలకు బహుమతులు పంచిపెట్టారు.

వరంగల్లు జిల్లా కాంగ్రెసు సంఘం

నూతనకార్యవర్గ సభ్యులు

హైదరాబాద్, ఫిబ్రవరి 14: జిల్లా కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి కె. కనకరత్నమ్మ ఈ క్రింది వారిని వరంగల్లు జిల్లా కాంగ్రెసు కార్యనిర్వాహకులుగా నియమించారు.

ఉపాధ్యక్షులు: శ్రీ కె. శేషారెడ్డి, డాక్టరు టి. ఎస్. మూర్తి, శ్రీ వి. వెంకటరెడ్డి. కార్యదర్శులు: శ్రీ జి. రామలింగం, శ్రీ కె. కొమరయ్య, శ్రీ ఇ. జగన్నాథరావు, కోశాధికారిణి: శ్రీమతి కొత్తకులజేబి. సభ్యులు: శ్రీయుతులు ఇ. లక్ష్మారెడ్డి, ఇ. వెంకటాచారి, సంపయ్య, కె. వి. జి. సుబ్బారావు, రెబుబ్బయ్య, పి. ధర్మారెడ్డి, ఆర్. ఎస్. మూర్తి, రాజన్‌బాబు, తలుగాన ఎంకబయ్య, ఆదిరెడ్డి. ఇ. జనార్దన రెడ్డి, ఇ. జగన్నాథరెడ్డి ఇ. మన్మథరావు. ఒక ముస్లిం సభ్యుని త్వరలో నియమిస్తారు.

చిత్తూరులో చవకదుకాణాలు

పురవాలక సంఘం విజ్ఞప్తి

చిత్తూరు, ఫిబ్రవరి 14: బహిరంగ మార్కెట్ ధరలు విపరీతంగా పెరిగి ప్రజలకు చాలా ఇబ్బందిగా ఉన్నది కనక చిత్తూరులో చవకదుకాణాలను విరివిగా యేర్పాటు చేయించడం సమంజసమని ప్రభుత్వానికి పురపాలకసంఘం విజ్ఞప్తి చేసింది. సమావేశానికి శ్రీ ఎస్. వి. వీరరాఘవులు నాయుడు అధ్యక్షతవహించారు. 1959-60 సంవత్సరానికి బడ్జెట్ సవరణ, 1960-61 బడ్జెట్ అంచనాలను శ్రీ ఎ. భూపతి నాయుడు సూచించిన సవరణలతో ఆమోదించారు. (స్వ. వి.)

మైసూరులో మోటారు సైకిళ్ళ ఫ్యాక్టరీ

బెంగుళూరు, ఫిబ్రవరి 16: మోటారు సైకిళ్ళ ఫ్యాక్టరీ ఒకటి ప్రైవేటు రంగంలో మైసూరులో ఏర్పాటు కాబోతున్నది. భారత ప్రభుత్వపు లైసెన్సింగ్ సంఘం ఇందుకు ఆమోదించింది. మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వి. డి. జెట్టి చెప్పారు.

హైదరాబాద్, ఫిబ్రవరి 16: పల్లపర్తి రెడ్డిని హత్య చేసినందుకు అనంతపురంజిల్లా పెనుమడుగు చేసే మరణశిక్షను విధించబడిన అనంతపురంజిల్లా చిన్నయక్కలూరు గ్రామం వాస్తవ్యులు పిచిరెడ్డి, గొల్లా నాగన్న, గొల్లా గంగన్న లను రాజమండ్రి జైలులో ఉరితీశారు.

న్యాయార్హ ప్రత్తి మార్కెట్

న్యూయార్క్, ఫిబ్రవరి 16

జూలై నాయిదా ధరలు ఈ విధంగా వున్నవి:

ప్రారంభి ధర	82.62
ముగింపు ధర	82.59

బొంబాయి మార్కెట్

బొంబాయి, ఫిబ్రవరి 17:

కండి రేటు	రు. 214-12-0
బంగారం రేటు	రు. 181-15-0
వజరపు	రు. 84-6-0

ఫోర్డు నిధి సహాయంతో సాంద్రవ్యవసాయాభివృద్ధి

ఆంధ్రలో పశ్చిమగోదావరిలో అమలు

హైదరాబాద్, ఫిబ్రవరి 16:— తీవ్రతర వస్తుభివృద్ధి నిమిత్తము ఫోర్డు ఫౌండేషన్‌వారు ఇచ్చే సహాయంతో అమలుచేసే పథకాన్ని పశ్చిమగోదావరిజిల్లాలో అమలుచేసే నిమిత్తం రాష్ట్రప్రభుత్వానికి, రాష్ట్రప్రభుత్వము యీ సంబంధంలో నియమించిన ప్రణాళికల ఘనుడువారు సిఫార్సు చేశారు. రాష్ట్రప్రభుత్వమువారు యీసిఫార్సును పస్తుతంటారని తెలుస్తోంది. దీనిప్రకారము ఈఏటినుంచి అయిదేళ్లు ఫోర్డు ఫౌండేషన్‌వారు దాదాపు 27 కోట్ల రూపాయలు సహాయం చేయుదురని సూచించారు.

రాష్ట్రప్రభుత్వం నియమించిన ప్రణాళికల సంఘంలో ప్రభుత్వప్రత్యేక ప్రధాన ఇంజనీరు శ్రీ ఎల్. వెంకట కృష్ణయ్యగారు వ్యవసాయశాఖ డైరెక్టరు శ్రీ డి. విశ్వనాథరెడ్డి సహకారసంఘాల రిజిస్ట్రార్ శ్రీ జి. విశ్వనాథ చెట్టి వున్నారు.

పశ్చిమగోదావరిజిల్లాను తీసుకు. శేషే ఏ జిల్లా కొలను కిటికీదగ్గరా పంటలకు అయి ఇబ్బంది వుండనవీ, పర్యవేక్షణకు కూడా స్వయవాహకశాఖ సిబ్బందికి జిల్లా హద్దులు అనువుగా వున్నవని, రైతులు కూడా కష్టించి పని చేసే స్వభావపు అలవాటు కలిగి మంచి ప్రావీణ్యం కలవారనీ ప్రణాళిక సంఘమువారు సూచించారట.

ఈ పథకాన్ని నుంటూరు, చిత్తూరు జిల్లాలతో కలిపి యీదు జిల్లాల్లోగాని, జిల్లాలలో ఒక డివిజన్‌లోగాని అమలుచేయాలనే సూచనను కేంద్ర ప్రభుత్వమువారు నిరాకరించారని తెలుస్తోంది. రాష్ట్రప్రభుత్వంవారు పశ్చిమగోదావరిజిల్లాను గూర్చి ప్రణాళికల సంఘ సిఫార్సును అంగీకరించి ఈ పథకాన్ని అమలు చేయగలదని తెలుస్తోంది.

ఇప్పుడు ఆ జిల్లాలో ప్రభుత్వము పెడుతున్న ఖర్చుతోడు అదనంగా సస్యాభివృద్ధికి ఎంత వ్యయము చేయవచ్చునో అందవలసిందిగా కేంద్రం రాష్ట్రాన్ని కోరింది. రాష్ట్రప్రభుత్వం అందవలసిన పంపి కేంద్రప్రభుత్వ సమాధానానికి ఎదురుచూస్తున్నారు. ఈ పథకము అయిదేళ్ళు అమలుజరుగుతుంది. దీనిప్రకారం రైతులకు అప్పులు, విత్తనాలు, ఎరువులు, గిడ్డంగిసౌకర్యాలు, రసాలు మున్నగు సౌకర్యాలు చిరిగిగా లభించగలవు. కేంద్రప్రభుత్వము ప్రతిరాష్ట్రంలోని ఒకప్రాంతాన్ని ఇందు నిమిత్తం సూచించవలసిందిగా ప్రతి రాష్ట్రాన్ని కోరింది.

ఆకాశవాణి

శుక్రవారం, ఫిబ్రవరి 19

[తెలుగులో వార్తలు - ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7.
ఆంగ్లంలో వార్తలు - ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 9]

హైదరాబాదు (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 కార్యక్రమవివరణ 6-40 భక్తిరంజని 7-15 పాఠాల పాచిత్రేవి 7-40 గాంధీదర్శ 8-15 హిం. వా. 8-30 భానిరథీ కర్మ బృందం.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే) 1-00 శ్రీమ కార్యక్రమం (హిందీ) 1-30 భిజన్ 2-00 విన 2-10 ఉ. వా. 2-20 గృహ మిక పాఠశాలలకు 2 50 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి, 8-45 సాయంత్రమిక పాఠశాలలకు (విజయవాడనుండి రిలే)

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వా. 6-15 వాతావరణ (ఉర్దూ) 6-45 ప్రసార గీత్ 7-15 గాంధీ దర్శ (ఉర్దూ) 7-30 మద్రాస్ రిలే 9-15 ఉ. వా. 9-30 విజయవాడ రిలే 9-45 హిందూస్థానీ గాత్ర సంగీతం 10 30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు (బి)

(42.02 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ రిలే 8-45 ప్రసార సమాప్తి.

(30.86 మీటర్లు)

మ॥ 12-30 ఎ రిలే 1-00 ఆర్. జాకర్ణి 1-30 ఎ రిలే 2-10 విన 2-30 కె. ఎస్. ఆర్. బాలకృష్ణశాస్త్రి 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, 8-45 ఎ రిలే.

(50.14 మీటర్లు)

సా॥ 6-00 ఎ రిలే 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఎ రిలే 9-15 కె. ఎస్. ఆర్. బాలకృష్ణశాస్త్రి 9-50 ఎ రిలే 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

(857.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-35 వాద్య సంగీతం 6-40 భక్తిరంజని (హైదరాబాద్ నుండి రిలే) 7-15 హైదరాబాద్ రిలే 7 40 గాంధీదర్శ (హైదరాబాద్ నుండి రిలే) 8-15 హిం. వా.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం 1 కె. రాజమణి 1-30 వాద్యసంగీతం.

సా॥ 8-30 క్రీడలు కోరిన పాటలు 8-45 మాధ్యమిక పాఠశాలలకు 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, 6 స్థానిక ప్రకటనలు 6 05 ప్రాం. వా. 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 మద్రాస్ రిలే 9.15 ఆకాశవాణి వాద్య బృందం 9-30 వర్జించిన అవ్యక్తరేఖ (పాటిక) 9-45 కె. రాజమణి 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మద్రాస్ (ఎ)

(819.1 మీటర్లు)

ఉ॥ 6-55 సుంకళి గానం 7 తుర్పాప్పాటలో గళి 7-10 కార్యక్రమ వివరణ (తమిళము) 7. 15 కె. వా 7-30 తిరుచ్చి రిలే 8 మధురగీతం 8-15 వాద్యసంగీతం.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలలకు (తమిళము) 1 మూదర నిగమ్పి 1-30 గానమంజరి 1-40 హిం వా 1-50 గీత మంజరి 2 కె, వా 2-10 గృహస్థ పాఠశాలలకు (తమిళము) 2-40 వాతావరణ సూచన,

సా॥ 5-30 పిల్లవుల కార్యక్రమం (తమిళము) 6 భజన 6.5 ప్రాంతీయ కెయిదిగళి 6-15 గ్రామస్థులకు (తమిళము) 7-15 కె, వా 7. 30 మధుర మణి అయ్యర్ 9 వాద్యగోష్ఠి 9-15 కదంబం 9-30 లలిత సంగీతపు మెట్లు 9-45 సంగీతామృతం 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

(211.8, 41.32 మీటర్లు)

ఉ॥ 6-55 ఎ రిలే 7-15 సంగీత మంజరి 7-30 ఎ రిలే.

(211.8, 31.28 మీటర్లు)

మ॥ 12 కార్మికుల కార్యక్రమము (తమిళము) 12-30 ఎ రిలే 1 కదంబం 1-40 గానమంజరి 2 మధురగీతం 2-10 ఎ రిలే.

(211.8, 60.98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్యసంగీతం 5-50 స్థానిక ప్రకటనలు 6 ఆం. వా. 6-05 ఎ రిలే 6-15 కార్యక్రమ వివరణ (తమిళము) 6-20 ఆర్. శకుంతల 7-15 సంగీతమాల 8-30 ఎ రిలే. 9-15 క్రీడా సమీక్ష (ఆంగ్లం) 9-25 వాద్యసంగీతం 9-30 పాశ్చాత్య సంగీతం 10-30 ప్రసారసమాప్తి.

మార్కెట్ ధరలు

మద్రాసు

మద్రాసు, ఫిబ్రవరి 17:

వజరపు (చిల్లరధర)	రు. 86-0-0
మైసూరు బంగారం	రు. 184-3-0
గుజరాతీ బంగారం	రు. 181-12-0
కండి చిల్లరధర (రూపాయలు)	2-8-0

ఆకు దర

500 కాయ ఆకుపత్తాకు	65

వేరుశెనగపప్పు

(500 కాయల కాయకు 1 కి)

మద్రాసు గిడ్డంగిపట్టి చిల్లరగా

ఎక్స్ సెల్లర్ 8% యస్. యస్. ఎ.	
రేటు	రూ. 890-98

వేరుశెనగపప్పు

(581 కాయల కాయకు 1-5)

(ఎండకాలపు వేరుశెనగపంట)

పపిలట్స్ కొత్తది	20

కొబ్బరినూనె

(87 కాయల డబ్బా 1-8)

క్వలన్ యం. యస్.	రూ 48.00
ఆలీప్	రూ 41.50
రాజా	రూ 41.50

తాడేపల్లిగూడెం మార్కెట్

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 16:— తాడేపల్లిగూడెంలో ధాన్యం, విత్తనాల ధరలు శేడీపిడంగా యున్నవి:

స్థానికంగా ధరలు:

ధాన్యం (బా. 166) బస్తా

అక్కుల్లు ,,	26.25
కృష్ణ కోటుకులు	27-50
పన్న కృష్ణ కోటుకులు	28-25
కిలిలీ పాంబులు	29-25
బంగారు తీగెలు	86-00

స్థానికంగా పచ్చిబియ్యం: (చిల్లరగా)

అక్కుల్లు (కుందం)	2-44
కృష్ణ కోటులు ,,	2-75

ఎరుపుతి ధరలు: పచ్చిబియ్యం:

(164 పౌన్లు పంచితో పవా)

బపంగి	40-50
అక్కుల్లు	41-00
కృష్ణ కోటుకులు	43-00
పన్న కృష్ణ కోటుకులు (ధాన్యం)	44-50
కిలిలీ పాంబాలు ,,	45-75
బంగారు తీగెలు ,,	55-50

ఉప్పుడు బియ్యం:

బపంగి	40-75
అక్కుల్లు పాతది ,,	41-00

(స్వ. ం.)

అంబాజీపేట కొబ్బరిమార్కెట్

మంగళవారం, ఫిబ్రవరి 7: నిన్న జరిగిన వారపు సంతలో కరిపారంలో కురిడీకాయ ధరలు ఉన్నాయి. నీటికాయ, రాశికొబ్బరి ధరలు తగ్గాయి. రాశికొబ్బరి గత 4, 5 మాసాలకంటె, భారీగా మార్కెట్‌కు వస్తుంది. క్రింది ధరలలో లేదా సరాలు జరిగాయి:

గంపేరా	రు 298
గటగటా	రు 288
చిటకాయ	రు 228
బొండాం-పెద్దవి	రు 155
బొండాం-చిన్నవి	రు 115
రాశి కొబ్బరి (కుంట్లు)	9 మన్నారు 162

అమ్మకము

హైదరాబాద్ (A.P) కాచిగూడ పద్మ పథనిలో పరుగులు గల ఒక రెండు అంతస్తుల మేడ వెంటనే అమ్మకమునకు గలదు. వివరములకు: జె. ఎస్. పద్మ, C/o బలరాం, ఎస్., యింటర్నేషనల్ రేడియో కం.॥ సుల్తాన్‌బజార్. ఫోన్: 5544, రెసిడెన్సు, 2517.

కావలెను

ఒక సుప్రసిద్ధ జనరల్ ఆయిల్ కంపెనికి, తూర్పుగోదావరి, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలో యిన్స్పెక్టర్లుగాను లేక బ్రాంచి కెక్రటరిగా పనిచేయుటకు యువకులు కావలెను. వివరములకు, బాక్సు నెం, 580 C/o ఆంధ్రపత్రికా, మద్రాసు-1.

టెండరు నోటీసు

ఆర్. ఎ. సి. డిపు విన్నులు, 31-00" పొడవు, 31-00" వ్యాసము, 0-2" మందముగలవి, పట్లయి చేయుటకు సీలు చేయబడిన టెండర్లు దిగువ పంక్తి ముచేసిన వారిచే 28-2-1960 పా॥ 4 గంటలవరకు తీసుకొనబడును. టెండరు నోటీసు, యితర వివరములు ఆఫీసు పని చేయు రోజులలో ఆఫీసునుండి పొందవచ్చును

(సం) ఎస్. జే సుందరరావు,
కమిషనరు.
పాలూరు మునిసిపాలిటీ,
పాలూరు, 9-2-60.

వైఖానస ఆగమ పరీక్షలు 1960

1960 వ సంవత్సరమునకు వార్షిక, వైఖానస ఆగమ పరీక్షలను శ్రీ వేంకటేశ్వరా ఓరియంటల్ కాలేజి, తిరుపతి వారు, తిరుపతి, విజయవాడ కేంద్రములలో ప్రవేశ, పర, ప్రవరలకు పరీక్షలు జరుగుతాయి.

పరీక్షలు ఏప్రిల్ మూడవ వారములో జరుపబడును. దేవిలు, దరఖాస్తు దారులకు ముందుగా తెలియపరచబడును. దరఖాస్తు ఫారములకు, వివరములకు ఈ దినపత్రిక చివరి వారమును బ్రాంచి పొందవచ్చును. దరఖాస్తులు తీసుకొనుటకు 10 మార్చి 1960 ఆఖరు తేదీ.

(Sd) B. Raghava Baliga
Principal, S.V.O. College.
Tirupati. 10-2.1960.

లీనా

అద్వితీయ పైపరి

తయారు చేయువారు:
హీరాచ్చి సుగంధి స్టోర్సు,
అహమదాబాదు-1.
మద్రాసు, తంబు స్ట్రీటు పోలీ డిస్ట్రిబ్యూటర్లు:
ఎస్. రమన్‌లాల్ బ్రదర్సు,
416, మింట్ వీధి, మద్రాసు-1.

తూ॥ గో॥ జిల్లా జడ్జీవారి కోర్టులో
I. P. No. 4 of 1959

పిటిషనర్లు: ద్విభాషి విశ్వనాథం తగైరా రెస్పాండెంటు: రాతపూడి కెంట్రాక్టు ఈ నెంబరులో రెస్పాండెంటును ఇన్సాల్వెంటుగా డిక్లేరుచేయవలసినదిగా ప్రతిపిటిషను దాఖలుచేసి రెస్పాండెంటుకు ఎన్ని పర్యాయాలు నోటీసు చేసినప్పటికీ అవేవి జరుగకపోయినందున 5-8-60 తేదీకి వాయిదా వేయుచూ ఆంధ్రపత్రికలో ప్రచురణ చేయవలసినదిగా కోర్టువారు ఉత్తర్వు వేయించివున్నారు. కోర్టు 5-8-1960 తేదీ ఉ॥ 10 కు రెస్పాండెంటు వ్యక్తిగానూ లేక వకీలుద్వారాగానీ కోర్టువారి రికార్డులకు కాలపరిమితిని లేదనీ Exparte గా విచారణ కొనసాగుతుందని తెలియపర్చడమైనది. పత్రి హనుమంతరావు
పిటిషనర్ల తరఫు అడ్వకేటు.
రాజమండ్రి, 18-2-1960

ఆగ్నేయ రైల్వే

రైల్వే భూములలో చేపలు పట్టుకొను హక్కు, పచ్చిక కోసుకొను హక్కు వేలము

కటక్ ఇంజనీరింగ్ డివిజన్‌లోని పరుపరు పెక్కు సులలో రైల్వే భూములలో 1960 ఏప్రిల్ 1-వ తేదీనుండి 1961 మార్చి 31-వ తేదీవరకు, ఒక సంవత్సర కాలమునకు చేపలు పట్టుకొను హక్కు, పచ్చిక కోసుకొను హక్కు బిలాస్పూర్, కటక్, కుర్దా రోడ్డు, బరంపురం అసిస్టెంటు యింజనీర్ల ఆఫీసువద్ద, రైల్వే మైలేజి 78 నుండి 180 (అసిస్టెంటు యింజనీరు, బిలాస్పూర్) 180 నుండి 360 (రెల్వర్ బ్రాంచిలో మైలు 246/12 నుండి 808/4 తోసహా అసిస్టెంటు యింజనీరు, కటక్) 260 నుండి 284 (పూరీ బ్రాంచి మైలు 288/14 నుండి 810 తోసహా) (అసిస్టెంటు యింజనీరు, కుర్దా రోడ్డు) 284 నుండి 419/12 (అసిస్టెంటు యింజనీరు, బరంపురం) లేదీ 1-6-1960 ఉదయం 11 గంటలకు వేలం వేయబడును.

పూర్తి వివరములు, నియమములు, ఇతర వివరములు, అయా అసిస్టెంటు యింజనీర్ల ఆఫీసులలో మాచుకోవచ్చును.

డివిజనల్ యింజనీరు, కటక్.

ఓవరింటెండింగ్ ఇంజనీరు,

ఇర్రిగేషన్ బ్రాంచి, తుంగభద్రా డాం.

తుంగభద్ర డాంపైట్ పి. ఓ.

నందికొట్కూరు పంచాయతీ, (కర్నూలు జిల్లా)

టెండరు నోటీసు

ఈ క్రింద కనుబరచిన పనులకు సీలువేసిన టెండరు 27-2-60 తేదీ పా॥ 4 గంటలవరకు యీ క్రింద పంతకనుచేసినవారిచే అంగీకరింపబడును. పదరు టెండర్లు ఆదిరోజు 5 గంటలకు పరిశీలింపబడును.

పని పేరు	ఎస్టిమేటు మొత్తం	డిపాజిట్ మొత్తం
1. ఆఫీసు కాంపౌండులో రెట్టిన బాత్ రూమ్ కట్టుట	రు. 800	రు. 40
2. మార్కెటులో దినమూంగాయలమార్కెటుకు పెద్దుకట్టుట	రు. 1500	రు. 75

కూరా: డిపాజిట్ తెల్లందని టెండర్లు అంగీకరింపబడవు. ఇతర వివరములు పంచాయతీ ఆఫీసునందు తెలిసికొనవచ్చును.

(సం) కె. సుబ్బారెడ్డి, ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

తుంగభద్రబోర్డు: (ఇర్రిగేషన్ బ్రాంచి)

చిట్ టెండర్ నోటీసునకు సవరణ

క్రింద కనబరచిన పనులకు పిలువబడిన "చిట్ టెండరు నోటీసు"లో దిగువ తెలిపిన సవరణలు చేయబడినవని తెలియజేయడమైనది.

పని పేరు	టెండరు తీసికొనుటకు ఆఖరు తేదీ	టెండరు ఫారములు అమ్ముట ఆఖరు తేదీ
1	2	3
1. మెలకల 9-2-820 నుండి 10-4-110 వరకు హైలెవల్ కెనాల్ త్రవ్వుట.	26-2-60	25-2-60
2. సుధ్యరక ఆదాయ గ్రూపునకు చెందిన వాటికి తుంగభద్ర డాం వద్ద రెస్టుహౌసు కట్టుట.	26-2-60	25-2-60

ఓవరింటెండింగ్ ఇంజనీరు,
ఇర్రిగేషన్ బ్రాంచి, తుంగభద్రా బోర్డు.
తుంగభద్ర డాంపైట్ పి. ఓ.

కాఫీ బోర్డు, బెంగుళూరు

కోయంబత్తూరునందు 9-2-60 తేదీన జరుపబడిన కాఫీ పూల అమ్మకములో కేరళకు నిమిత్తము యీ క్రింద తెలిపిన రకములు, తరగతుల కాఫీ బోసట్ రకములద్వారా విడుదల చేయబడినవి.

రకము సం.	రకము, తరగతి.	(కిలోగ్రాములలో) పరిమాణము	50 కిలోగ్రా చేరు మూడు 113 పౌనులయూనిట్ 1టికి ధరల వివరములు (యూపాయలలో బాస్సుపద్ధ, పర్కున్ పద్ధ (అమ్మకంపన్ను, స్థానిక పన్నులు ప్రత్యేకం.)
1	2	3	4
	అరేబికా చెర్రీ		
1.	అరేబికా చెర్రీ 'బిబి'	14,777	171.10 టు 194.00
2.	అరేబికా చెర్రీ ప్లాట్స్	12,509.50	147.10 టు 191.10
3.	అరేబికా చెర్రీ బోల్డ్	40,447	120.00 టు 192.20
4.	అరేబికా క్లీనింగ్స్ ఎ	552	180.10
5.	అరేబికా క్లీనింగ్స్ ప్లాట్స్	4,884	180.10
6.	అరేబికా క్లీనింగ్స్ బిబి	1651	194.40
7.	అరేబికా స్టిప్పింగ్స్ బిబి	1,182	176.10
8.	అరేబికా పెల్స్ బిబి	1,181	205.90
9.	అరేబికా చెర్రీ మిక్స్డ్ ప్లాట్స్	482	102.85
10.	అరేబికా క్లీనింగ్స్ బోల్డ్	5,991	155.25 టు 161.10
11.	అరేబికా పైల్స్ బోల్డ్	11,086	180.90 టు 177.10
12.	అరేబికా ఇ. పి. పార్చిమెంటు పైల్స్	775	140.10
13.	అరేబికా పెల్స్ ప్లాట్స్	2,801	185.00
14.	అరేబికా స్

తూర్పుగోదావరిజిల్లా వర్తకమహాజనసభ రాజమండ్రిలో ఈనెల 4 వ తేదీని శ్రీ దేవత రామమోహన రావు అధ్యక్షతను జరిగింది.

రాష్ట్రశాసనసభ బడ్జెటు సమావేశం ప్రారంభం

నూతన మంత్రులకు సభ్యుల అభినందన

హైదరాబాద్, ఫిబ్రవరి 16:— ఆంధ్రప్రదేశ్ శాసనసభ బడ్జెటు సమావేశం ఇవాళ పాయంత్రం ప్రారంభమైనది.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, వారి సహచరులు శాసనసభలో ఈ మధ్య ప్రభుత్వ స్థానాల్లో అభిషులైనప్పుడు ప్రతిపక్ష నాయకుడు, ప్రతిపక్ష సభ్యులు అనేకమంది పక్షి ప్రారంభ మవటానికి ముందు వారితో కరచాలనము చేసి వారిని అభినందించారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య కొత్తమంత్రులు శ్రీ పుల్లూరి పట్టాభిరామారావు, శ్రీ కె. చంద్రమౌళి, శ్రీ వీ. రంగారెడ్డి, శ్రీ సూకల రామచంద్రారెడ్డి, శ్రీ పి. వి. జి. రాజు, శ్రీ కొండా లక్ష్మణ్, శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, శ్రీమతి మసూరా బేగం పక్షముల అభినందన మను అందుకొని వారికి తమ కృతజ్ఞతలు తెలిపారు.

ఉప ముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడ్డి, పాత మంత్రులు శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు, శ్రీ యం. నరసింగరావు గారలను కూడా అనేకమంది అభినందించారు.

ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఈనెల 20 వ తేదీన రాష్ట్రసభలో 1960-61 సంవత్సరం బడ్జెటును ప్రతిపాదిస్తారు.

ఇద్దరు సభ్యుల మృతికి సంతాపం

ఆంధ్రప్రదేశ్ శాసనసభ వారు ఈ నెల పాయంత్రం కాలము గంటలకు సమావేశమై పీఠాపురం నియోజకవర్గం సభ్యుడు శ్రీ వాడ్రేవు గోపాలకృష్ణ, పింగళి జాతి పక్షపాతి శ్రీ జి. రామునాయుడు గార్ల మృతికి సంతాపాన్ని వెల్లడిస్తూ వారి కుటుంబాలకు తమ సానుభూతిని తెలుపుతూ తీర్మానించారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, శ్రీ గోపాలకృష్ణ సంతాపము, ప్రజాహిత పథమను ప్రశంసిస్తూ వారి మృతివల్ల తీరని లోటు ఏర్పడినదన్నారు. ప్రతిపక్ష నాయకులు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య స్వతంత్రపక్షము తరపున శ్రీ జాగిరేని వెంకయ్య, విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు, సభాపతి శ్రీ కాళేశ్వరరావు శ్రీ గోపాలకృష్ణ గుణగణాలను గూర్చి ప్రస్తావిస్తూ వారి మృతికి తమ సంతాపాన్ని తెలిపారు.

శ్రీ గోపాలకృష్ణ ఆత్మశాంతికి గాను రెండు నిమిషాలు నిలబడి మౌనప్రార్థనలు చేశారు. శ్రీ గోపాలకృష్ణ సభ్యుల గౌరవార్థము సభను ఒక అరగంటపాటు సభాపతి వాయిదా వేశారు.

ఎస్టేట్లు రద్దు సవరణ బిల్లు

పరిశీలన ఫిబ్రవరి 18 కి వాయిదా

హైదరాబాద్, ఫిబ్రవరి 16; ఉప ముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి ఇవాళ శాసనసభలో మద్రాసు ఎస్టేట్ల రద్దు మరియు రైతుల రీగా మార్పు, దట్టమును సవరించేబిల్లు పరిశీలనకు ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. సుందరయ్య నురిశాంపదను కమ్యూనిస్టు, స్వతంత్ర పార్టీ సభ్యులమూదవపై ఫిబ్రవరి 18 వ తేదీకి వాయిదా వేయటానికి అంగీకరించారు.

ఈబిల్లుపై ప్రథమ పక్షము శాసన సభ డిసెంబరు సమావేశంలో జరిగింది. ప్రభావదట్టము అమలులో కనిపించిన లోపాలను విచారించుటకు గాక, స్వాధీనం చేసుకున్న ఎస్టేట్లలో ప్రభుత్వము నీటి వనరులను ఏర్పాటు చేసినప్పుడు అదనపు నీటి సిగా విధింపుకు కూడా ఈ సవరణ తలపెట్టబడింది. భూస్వాములకు అనవసర పరిహారము చాంకలలో చెల్లించే అవకాశంకూడా ఈబిల్లు ద్వారా ప్రభుత్వానికి లభిస్తుంది.

రాష్ట్రపతి అస్వస్థత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16: రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ అస్వస్థతవల్ల 19 వ తేదీన ధనేరా—నుండి విస్తరణ బాక్ బర్మీలకు కార్యక్రమం రద్దు చేసుకున్నట్లు తెలిసింది. 20 వ తేదీ జలంధర్ కార్యక్రమం కూడా రద్దయింది.

శాసనసభ ప్రశ్నోత్తరాలు:

ఆహారధాన్యాల్లో ప్రభుత్వ వ్యాపారం

పథకం ఆలోచనలో ఉన్నట్లు

శాసనసభలో మంత్రి వెల్లడి

హైదరాబాద్, ఫిబ్రవరి 16: ఆహారధాన్యాలలో ప్రభుత్వ వ్యాపార పథకము అమలుజరిపే విషయం ప్రభుత్వంవారి ఆలోచనలో వున్నట్టు వ్యవసాయమంత్రి శ్రీ సూకల రామచంద్రారెడ్డి ఇవాళ శాసనసభకు తెలియజేశారు.

ఇజ్రేల్‌తో వ్యాపారం: ఇరాన్‌కు హెచ్చరిక

కైరో, ఫిబ్రవరి 16: ఇజ్రేల్‌తో వ్యాపారం వృద్ధిచేసుకోవటం పలస అరబ్బు - ఇరాన్ సంబంధాలపై కలిగే ప్రభావం గురించి ఇరాన్ విదేశాంగశాఖకు స్పష్టంచేయాలని టెహరాన్‌లోని తమ రాయబారులందరికీ అరబ్బు రాజ్యాలు ఆదేశాలు పంపినవని "అల్ అహ్రామ్" వ్రాసింది. ఈ విషయమై అరబ్ రాష్ట్రాలకు పంపించిన సందేశాన్ని పత్రికకు సర్దించారు. అరబ్బు లీగ్ ప్రతినిధులు టెహరాన్‌కు వెళ్లగానికి వచ్చినట్లుకూడా ఈ పత్రిక తెలిపింది.

1959 డిసెంబరు 15వ పూర్వం వరకు లైసెన్సు జారీచేసే పుత్తిన్వు లేదనీ, ఆంధ్రప్రదేశ్ ఆహార ధాన్యవ్యాపారస్థుల లైసెన్సింగ్ పుస్తకాలు జారీఅయిన తరవాత 8,158 లైసెన్సులు జారీ అయినవని కూడా మంత్రి చెప్పారు.

1663 ఆత్మహత్యలు

1959 లో జనవరి ఒకటోతేదీ నుంచి సెప్టెంబరు 15 వరకు ఎనిమిదన్నర నెలలో 1663 మంది ఆత్మహత్య చేసుకున్నట్లు అంతరంగికశాఖమంత్రి శ్రీ మందుముల నరసింగరావు ఇవాళ శాసనసభలో చెప్పారు.

ఇందులో సగానికిపైగా 944 మందిపురుషులు, 719 మందిస్త్రీలు వున్నారు.

ఈ ఆత్మహత్యలకు కారణాలను గూర్చి విమర్శ జరగలేదని మంత్రి మరొక ప్రశ్నకు సమాధానం ఇచ్చారు.

ఎత్తిపోతల వద్ద విలాస కేంద్రం

ప్రణాళికలు, పరూచారశాఖల మంత్రి శ్రీ పీడికల రంగారెడ్డి వాగార్జునసాగర్ ప్రాజెక్టుకు సమీపంలోని ఎత్తిపోతల జలపాతము ప్రాంతమును విలాస యాత్రా కేంద్రముగా అభివృద్ధి చేయదలచినట్లు తెలియజేశారు.

అక్కడి కృష్ణానదిలో కలిసే ముందు వున్న పాతము దగ్గర ఒక విశ్రాంతి గృహమును నిర్మిస్తారని కూడా శ్రీ రంగారెడ్డి చెప్పారు.

పాఠశాలలో తలిదండ్రుల సంఘాలు

రాష్ట్రంలోని ఉన్నత పాఠశాలల విద్యార్థులలో అవిధేయత, అశాంతము అణచివేయుటకు గాను ఉన్నత పాఠశాలల్లో తల్లిదండ్రుల సంఘాలను ఏర్పాటు చేయవలసిందిగా పుత్రిరులు జారీచేసినట్లు విద్యామంత్రి శ్రీ ఎన్. వి. పి. పట్టాభిరామారావు ఇవాళ శాసనసభకు తెలియజేశారు.

ఆంధ్ర ప్రాంతంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల హాజరు ఎక్కువగ అయ్యేటట్లు చూసే నిమిత్తము బృహాను నివారించే నిమిత్తము స్థానికముగా తల్లిదండ్రుల సంఘాలను ఏర్పాటు చేయాలని. క్రింది ఉద్యోగులను ఆదేశించినట్లు కూడా విద్యామంత్రి చెప్పారు.

పాలస్తీనా విముక్తి

కాశింకు నాసర్ సవాల్

డమస్కస్, ఫిబ్రవరి 16: పాలస్తీనా నిజంగా విముక్తి ప్రసాదించాలనే గనుక కోరిక ఉన్నట్లయితే నిరాయుధ ఇరాక్ దళాలను పంపవలసిందిగా మేజరు జనరల్ అబ్దుల్ కరీం కాసింకు అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్ ఒక సవాలు విసిరాడు.

ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ నాసర్ ఇంకా యిలా అన్నాడు.

"ఇరాక్ సైన్యాన్ని తమ రిపబ్లిక్‌కు పంపమని కోరుతున్నాను. మన సైన్యాలు పోదర సైన్యాలేగదా. పాయుధులై సిద్ధంగా వుంటారు, ఒకరి కొకరు తోడుగా."

"ఇరాక్‌లో పాలస్తీనా రిపబ్లిక్ పేరుతో విధి విధానాలు చేశారు. కాని నట్టి విధానాలు, కట్టుబాట్లు విముక్తం చేయుటకే. ధైర్యం వుంటే ఇరాక్ సైన్యాన్ని తమ సరిహద్దులలో వుంచే సైన్యం పక్కనే వుంచాలి. అరబ్బులంతా ఒక జాతి అనుకొని గర్వపడే ప్రతి ఒక్కడూ అరబ్బు జాతి చాలా శక్తివంతమైనదని భావించుకోవాలి.

"పైన పంచి యూనిఫేట్స్ వరకు పాలించాలని ఇజ్రాయిల్ కలలు కంటుంది. ఆ అటలేవి పాగకని చెప్పుతున్నాం. ప్రస్తుత సైన్యం ఇజ్రాయిల్ పరిహద్దున వున్నది. అలాగే ద్వితీయ సైన్యం ఇరాక్ - అరబ్ రిపబ్లిక్ ఏర్పాటు కిదళం వుంచే వుంచింది. అయితే జనరల్ కాసిం అలా పంప నిరాకరిస్తున్నాడు.

మురికివాడలలో బాలల క్లబ్బులు

రాజధానిలో నేర ప్రవృత్తి నిరోధించే ఏర్పాటు: పోలీస్ కమీషనర్ వివరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 16:— నగరంలోని పిల్లలు తిప్పవారి పట్టకుండా వుండేందుకు తమ తమ్మేరాత్ బజారు మురికివాడలలో బాలలక్లబ్బులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నట్లు నగర పోలీసు కమిషనర్ శ్రీ బి. కల్యాణరావు తెలియజేశారు.

విద్య పాయంత్రం కమిషనర్ పత్రికా ప్రతినిధులను సమావేశపరచి 1959 లో జరిగిన పనివిశేషాలు తీసుకొని 1960 సంవత్సరం కార్యక్రమాలను వివరించారు.

ప్రభుత్వముదాగా ఏర్పాటు చేయదలచిన యీ క్లబ్బులలో పిల్లలందరికీ ప్రవేశం ఉంటుందనీ అయితే చేపాటు తమను వున్నవారిని పోషకులను పంపుతారనీ కమిషనర్ చెప్పారు.

వచ్చే అయిదేళ్లలో జంటనగరాల్లో 25 వేల రూపాయలు ఖర్చుచేసి ఆరు ఆటోమాటిక్ సిగ్నల్సు ఏర్పాటు చేస్తారనీ అందులో రెండేవి ఈ సంవత్సరమే అమరుస్తారని పోలీసు కమిషనర్ ప్రకటించారు. ప్రస్తుతం ఇలాంటి సిగ్నల్సు మద్రాసు, బొంబాయిలలోమాత్రమే వున్నవి.

ట్రాఫిక్ కంట్రోలు కట్టుబాట్లకు గాను ఈ మొత్తంలోకూడా కలపుకొని ప్రభుత్వమువారు 60 వేల రూపాయలు మంజూరుచేశారు. ఈ మొత్తములో 10 వేల రూపాయల అదనపు వ్యయంకూడా చేయవుంది.

నగర పోలీసు కమిషనర్ ఇంకా ఈ విషయాలు కూడా తెలియజేశారు:

"1959 లో జంటనగరాల్లో నేరాలు తగ్గుముఖంలో వున్నాయి. నేరాల పరిశోధనలో శాతము పెరిగింది. శిక్షలో అంతకంటే మైన శేకులలమాత్రం యీ లెక్కలోకి వస్తాయి. సంవత్సరంలో 298 శేకులకు 1804 అంటే 40% శేకులలో శిక్షలతో అంతమైనాయి. 1957 లో 14%, 1958 లో 21% శేకులలో శిక్షలు పడాయి.

జంటనగరాల శివార్లకు సెంట్రల్ క్రైంసీక్షన్ శోధించిన నేరాలశాతము 1958 లో 49.5% నుండి 1959 లో 79%కు పెరిగింది.

ఇళ్ళలోదూరి చేసిన నేరాల సంఖ్య 1959 లో 596 గా వుంది. 1958 లో 768. 1957 లో 998 నేరాలుజరిగాయి. శాలాలు బ్రద్దలు కొట్టిన 80 శాతమైన నేరాలలో 28 నేరాలు, ఎదు పెద్ద దొంగతనం నేరాల్లో మూడు నేరాలు దూర్చి దర్యాప్తు జయప్రదమైనది.

నిషేధిత కాలంలో అవినీతి నిరోధక చట్టము క్రింద 486 మందిని అరెస్టు చేశారు. ఇందులో 15 మందిని వారి కోర్కెపై ఏసిబి నగర్ లోని అనియంత్రణకు పంపారు. కల్లుగీతపాత బట్టీలమీద వెయ్యికాదులు జరిగాయి. 216 స్టిల్లను పట్టుకొని 216 గాలనుల సారాయిని స్వాధీనం చేసుకున్నారు. 112 మందిని అరెస్టుచేసి 17 బేల గాలనుల ఊటను ధ్వంసంచేశారు.

జంటనగరాల్లోని పట్టా, జాగా గృహాలపై తిరచుదాడులు జరుగుతూ వుంటున్నాయి. కాని పట్టణంలో లోపం వున్నందున రిజిస్టర్డు క్లబ్బులను ఏర్పాటుచేయటానికి వీలులేకుండా వుంది.

పోలీసుకంట్రోలు విభాగము పని తృప్తికరంగావుంది. డిప్యూటీకమిషనర్ ఆధ్వర్యాన క్రైంబ్రాంచి కంట్రోలు కనికి ప్రత్యేకగా 3 జతుల 64 వేల రూపాయలతో నిర్మించబడుతున్న కొత్తభవనం నుండి పని చేస్తుంది. ఈ భవనం 1960 ఆఖరుకు తయారు అవుతుంది. నిగూఢ అయిదు ప్రేలుడు సంఘటనలు జరిగాయి. దురదృష్టవశాత్ ఇల్లాంటి సంఘటనల నివారణకు ప్రజలనుండి సహకారము తగినంత లభించటంలేదు. అనధికారముగా ప్రేలుడు వస్తువులు పుంజుకున్న వారిగూర్చి భోగట్టా ఇచ్చిన వారిని తగురీతిని సత్కరిస్తాము.

ట్రాఫిక్ దీవులను పునర్నిర్మించి, అలంకరించి, 'ఆటోపాగు' బోర్డులను ఏర్పాటు చేయాలని కూడా పోలీసు శాఖ వారి ఆలోచనలో వుంది. ట్రాఫిక్ కంట్రోలుకు ఇబ్బందిగావుంటే కొన్ని బస్సుస్టాపులను మార్చారు. ఆబిడ్స్ రోడ్డు ట్రాఫిక్ దిశకు బస్సుస్టాపుమధ్యవున్న దూరాలను తగ్గించి వేయిస్తాము.

గోడు ప్రమాదాలుకూడా తగ్గాయి. 1959 లో 108 ప్రమాదాలు జరిగాయి. ఇది 1957 లో 180, 1959 లో 185 గా వున్నాయి."

మోటారు వాహనముల చట్టము, పోలీసు చట్టములక్రింద మొదటిసారి తప్పుచేసిన మోటారు వున్న వారికి హెచ్చరిక చీటీ ఇచ్చేపద్ధతిని అనుసరించ దలచినట్టు నగరపోలీసు కమిషనర్ తెలియజేశారు.

గోడు తక్కువగా వున్నందున హైదరాబాద్‌లో ట్రాఫిక్ కంట్రోలు, ప్రమాదాల నివారణ పెద్దసమస్యగా వుందనికూడా కమిషనర్ అన్నారు.

మార్చి 2 నుంచీ రహదార్లశాఖ సిబ్బంది సమ్మె

విజయవాడ, ఫిబ్రవరి 16: విజయవాడ, రాజమండ్రి పట్టణాలలో మార్చి 2 వ తేదీనుంచీ సమ్మెచేయాలని ఆంధ్రప్రదేశ్ రహదార్లఉద్యోగుల కృష్ణా జిల్లా శాఖ సర్వసభ్యసమావేశం నిర్ణయించింది. ఈ సమావేశం ఆదివారం ఇక్కడ జరిగింది. ఉద్యోగుల కోరికలు నెరవేరేందుకు ఇతర మార్గాలేమీ కనిపించనందున సమావేశంలో ఇట్లా తీర్మానించవలసి వచ్చినదని ఈ ఉద్యోగులసంఘం ప్రధానకార్యదర్శి ప్రకటనలో వివరించారు.

రహదార్లశాఖ ఉద్యోగులందరినీ రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించి ఉద్యోగపరిహారాలను పెంపొందించి కనీసవేతనాలసంఘం సిఫార్సులను అమలుజరపవలసినదిగా వీరు కోరుతున్నారు.

శ్రీ కాళేశ్వరరావు రాజీనామా

హైదరాబాద్ ఫిబ్రవరి 16: ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు శాసన సభ కాంగ్రెసు పక్ష సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు.

ఇటీవల ఇక్కడ జరిగిన శాసన సభ్యులు సమావేశంలో కల్లడి అయిన అభిప్రాయాన్ని పురస్కరించుకొని శ్రీ కాళేశ్వరరావు శాసనసభా కాంగ్రెసు పక్ష సభ్యత్వమునకేగాక కృష్ణాజిల్లా పరిషత్తు సభ్యత్వాని కూడా రాజీనామా ఇచ్చారు.

సెంట్రల్ ఎక్సైజ్. మద్రాసు.

భారీ ఎక్స్ కలాలు, క్లేమ్స్, ప్రత్యేకంతైన బంగారుప్రమము, పనలు, ప్రత్తి, సిల్కుబట్ట చరకులు, యితర చిల్లరసామానులు, కలెక్టరు ఆఫ్ సెంట్రల్ ఎక్సైజు, 15, హ్యారింగ్టన్ రోడ్డు, మద్రాసు-31 వారి ఆఫీసుపక్క, తేది 28-2-1960 నుండి యు 24-2-1960. మధ్యాహ్నం 1 30 గం. లకు వేలములో అమ్మబడును. వేసము చరకులు, విభిన్నవలల మద్రాసు కలెక్టరు ఆఫ్ సెంట్రల్ ఎక్సైజ్ ఆఫీసు నుండి పొందవచ్చును. DA-457(46)

"ప్రోటెక్స్ అంటేనే నాకిష్టం. ఎందుకంటే, అది చాలా చవక; మా ఇంటిలో అందరికీ పనికి వస్తుంది."







ఎట్లు, ఎందుచేత

'అనాసిన్'

అందలి నాలుగు మందులవల్ల

తలనొప్పులు, జలుబులు, జ్వరము, పోటికి చాలామంచిది

'అనాసిన్' కంటె అతివేగముగా మరేదీ చర్య జరుపదు

Registered User: GEOFFREY MANNERS & CO. PRIVATE LTD.

గంటల పంచాంగం

వికారినామ సం॥ మాఘ బ॥ షష్ఠి 1960 సం॥ ఫిబ్రవరి 18 గురువారం శు॥ షష్ఠి 19-59 స్వాతి 24-8 శే వర్జ్యం 7-47 కు వర్జ్యం రా॥ 8-28 బ॥ బ॥ సప్తమి ఫిబ్రవరి 19 శుక్రవారం శు॥ సప్తమి 18-16 విశా 2-57 శే వర్జ్యం 6-55 కు వర్జ్యం రా॥ 2-48 బ॥ 4-14 కు.

ఆంధ్రపత్రిక

ఉచితమైన మొదటిదీ
పరపర యుక్తియును తన మనసందుకు కగు అ
పొందుటకు నవి పేయబడినవి
కలాయతము పరమదర్శనప్రకటనా శెల్లడి
సుహారాలకము)

వికారినామ సం॥ మాఘ బ॥ షష్ఠి
గురువారం

పరిశ్రమలు

దేశంలో కొన్ని ఇతర రాష్ట్రాలలోవలె ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలు అభివృద్ధి చెందక పోవడానికి కొన్ని ముఖ్యకారణాలున్నవి. ఒకటి: స్టాక్ కంపెనీలను ఏర్పాటు చేసుకొని, తగిన పెట్టుబడి ప్రోగుచేసుకొనగల స్థితి ఏర్పడివుండడం; రెండు: ఒకవేళ పెట్టుబడులు పెట్టగల వారు ఎవరైనావున్నా వారు ఇతర రాష్ట్రాలలో లాభసాటిగా వున్న పరిశ్రమలలో తమ పెట్టుబడులను పెట్టడం; మూడు: ఒకవేళ రాష్ట్రంలో కంపెనీలు నెలకొల్పితే అవి అల్పకాలం నిలవక పోవడం; నాల్గు: సముద్రపు రేవులుగాని, రవాణా సౌకర్యాలుగాని, సరిగా లేకపోవడం; ఐదు: చెప్పుకోదగిన బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలు రాష్ట్రంలో పెద్దగా లేకపోవడం; ఆరు: అన్నిటికన్నా అధికంగా కార్మిక తగాదాలవల్ల పెట్టుబడి పెట్టగలవారు భయపడడం.

కొన్ని ఇతర చిల్లర కారణాలున్నా ఇవే ప్రధానమైనవి. అందులోకూడా కార్మికులతో సంబంధించిన కారణం అతి ప్రధానమైంది. ఇందుకు రాష్ట్రంలోని కొన్ని రాజకీయపక్షాలు విధిగా బాధ్యతవహించవలసి వుంటుంది. ఈ పక్షాలు పరిశ్రమల అభివృద్ధి ముఖ్యంగా రాజకీయసిద్ధాంతాలు ముఖ్యమైనందువల్ల రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టగల వారు భయపడి ఇతర రాష్ట్రాలకు వాటిని తరలించడం జరుగుతున్నది. అంతేగాక ఇతర రాష్ట్రాలనుండి పెట్టుబడులు మనరాష్ట్రానికి అధికంగా రావడంలేదు. ఇప్పుడు రాష్ట్రప్రభుత్వమేమి, రాజకీయ పక్షాలేమి ఈ పరిస్థితిని చక్కబెట్టుకోలేని పక్షంలో రాష్ట్రంలో పెద్దఎత్తున పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన ప్రతిపదిక ఏర్పడడం కష్టం అయిపోతుంది.

అంతమాత్రంచేత రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు కృషి జరగరాదని ఎవరూఅనరు. కాని పరిశ్రమల స్థాపనకు అనువైన పరిస్థితులను, సౌకర్యాలను కల్పించకపోతే లాభంలేదనిమాత్రం చెప్పకతప్పదు. కాబట్టి ప్రభుత్వం పరిశ్రమల అభివృద్ధిని కాంక్షించేపక్షంలో ముందు ఈ పరిస్థితులను చక్కబెట్టుకోవలసి వుంటుంది. అది కానిపక్షంలో, రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధి మాట ఎట్లా వున్నా అసలు రాష్ట్రమే ఇప్పటికన్నా వెనుకబడిపోతుంది. ఎందుచేతనంటే భూమిమీద ఆధారపడి జీవించే జనం అధికమై జీవనప్రమాణం తగ్గిపోతుంది. అందువల్ల పరిశ్రమలను పెంపొందింపుకోవలసిన అవసరం. ఆంధ్రప్రదేశ్‌కు ఎంతైనావున్నది.

రాష్ట్రప్రభుత్వంకూడా ఈ విషయాన్ని గమనించింది. అందుకే 1956 లో ఆంధ్రప్రదేశ్ ఫైనాన్సు కార్పొరేషన్‌ను నెలకొల్పింది. ఇప్పుడు పరిశ్రమల అభివృద్ధి సహాయసంస్థను నెలకొల్పాలని నిశ్చయం చేసుకున్నది. అయితే ఈ ఆర్థిక సహాయసంస్థలను నెలకొల్పినంత మాత్రంచేత వ్యవహారం తీరిపోయినట్లు కాదు. స్థానికంగా పెట్టుబడులు ముందుకు రావడానికి అనువైన పరిస్థితులను కల్పించవలసి వుంటుంది. అంతేగాక ఏయే పరిశ్రమలను నెలకొల్పితే వ్యవసాయంలో వున్న జనం రద్దీతగ్గి నిరుద్యోగం త్వరగా నివారణఅయ్యే అవకాశం, ఉత్పత్తి త్వరగా ప్రారంభం అయ్యేపద్ధతి ఏర్పడుతుందో చూసుకోవలసి వుంటుంది. మన రాష్ట్రం ప్రస్తుతం వ్యావసాయకరాష్ట్రం గనుక ముఖ్యంగా వ్యావసాయ సంబంధమైన పరిశ్రమలు ఎక్కువగా అభివృద్ధి అయ్యేట్లుగా చూడకుంటే రాష్ట్రానికి, దేశానికూడా మేలుదరుగుతుంది. అంతేగాక పజల మనః ప్రవృత్తి పరిశ్రమలకుఅభిముఖం అవుతుంది. అట్లాగాక పెట్టిందే ఒక పెద్దపరిశ్రమ తిన్నదే ఒ పెద్దదెబ్బగా సాగితే పరిశ్రమల అభివృద్ధికి తగిన వాతావరణం ఏర్పడదు. పరిశ్రమల స్థాపనలో అనురక్తి వాచామాత్రంగా ఏగాక క్రియలోకూడ కన్పించాలంటే నెలకొల్పిన పరిశ్రమలు జయప్రదంకావాలి.

ఈ సందర్భంలో రాష్ట్రప్రభుత్వం గమనించవలసిన విషయం ఇంకా కటికూడ వున్నది. కేంద్రప్రభుత్వాన్ని ఏవేళో పరిశ్రమలు, పెట్టుబడులు అర్థించడంకన్నా తామ ఎవరికితగిన రాజకీయమైన కారణాలను పురస్కరించుకొని చేర్చే అనవసరమైన ప్రాజెక్టులను మానుకొని వాటికి కేటాయించే డబ్బుతో పరిశ్రమల అభివృద్ధికి దోహదం ఇవ్వడం, స్థానికంగా పెట్టుబడులు లభ్యమయ్యేటట్లు చూడడం ముఖ్యం. వైనుండి పెట్టుబడులను దిగుమతిచేసుకొని పరిశ్రమలను స్థాపించుకొన్నంత మాత్రంచేత పరిశ్రమలు అభివృద్ధి అవుతున్నట్లు కాదు. ప్రజలలోకూడా వాటిపట్ల ఉత్సాహం ఏర్పడేట్లు చూసుకోవాలి.

ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో వివిధ పరిశ్రమలలో పెట్టుబడులను పరిశీలన చేసినట్లయితే కొన్ని ప్రధానమైన పరిశ్రమలలో ఇతర రాష్ట్రవాసుల పెట్టుబడులు అధికంగాను రాష్ట్రవాసుల పెట్టుబడులు అల్పంగాను వున్నట్లు తేలుతుంది. ఇందువల్ల ఒకవిధంగా రాష్ట్రం దెబ్బతింటున్నది. అంటే ఇతర రాష్ట్రాలవారు ఆయాపరిశ్రమలలో ఇక్కడ డబ్బుగడించి దానిని తమ రాష్ట్రాలకు చేరవేయడం జరుగుతున్నది. కాబట్టి ప్రభుత్వం ముందు ప్రజలలో పారిశ్రామికమైన మనస్తత్వం ఏర్పడేట్లు చూడవలసి వున్నది. అందుకు ప్రభుత్వం ప్రజలతో భాగస్వామ్యానికి దిగి కొన్ని ముఖ్యమైన పరిశ్రమలను నెలకొల్పితే బాగుంటుంది.

వెనుకబడిన వారికి సౌకర్యాలు

పేదతనం ఎక్కడ ఏరూపంలో ఉన్నా పేదతనమే. ఆ పేదతనం వెన్నంటి విద్యానిహీనత, అజ్ఞానం, అనుదిన బాధలు అవశేషం ఆశ్రయించి వుంటాయి. అందుకనే పేదతనం మానవులలోనికి బద్ధశత్రువుగా భావించి, దాని నిర్మూలనకు అన్నిరకాలుగా ప్రయత్నిస్తున్నారు.

కాని మనదేశంలో ఒకచిత్రమైన పరిస్థితి ఏర్పడి ఉన్నది. అన్నికులాలలోనూ పేదవారున్నారు నిజమే. అయితే పేదతనానికి పెట్టినదిపేరుగా తరతరాలుగా అందుమూలంగా అనేక బాధలను అనుభవిస్తున్న కొన్ని కులాలున్నవి.

అందువల్లనే కేవలం పేదతనం పైనే పోరాడుటకాక, ఇక్కడి ప్రత్యేకించి నిమ్నజాతుల పునరుద్ధరణకై అసాధారణకృషి కొనసాగవలసి ఉన్నది. ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపగలమని ముఖ్యమంత్రి సంజీవయ్యగారు పునరుద్ఘాటించడం అభినందనార్హమైన అంశం.

విద్యాపౌకర్యాలలో వెనుకబడినవారెవరైనా సరినమానంగా మూడవ తెలిసన్న వాదాన్ని ఖండిస్తూ, తగ తరాలుగా వెనుకబడిఉన్న జాతులకు ప్రత్యేకసౌకర్యాలు అవసరమని, అని లేనినాడు వారు ముందుకు రాలేరని వారన్నారు.

ఇందులో సత్యం ఎంతైనా ఉన్నది. ఇప్పటికైనా పేదరికం, అజ్ఞానం, అవిద్య ఇలాంటి వాటిలో వెనుకబడినకులాలదే అగ్రస్థానం. మిగతాకులాలలో, వర్గాలలో పేదవారు లేరని కాదు; అవిద్యావంతులు వారు దూరంగా ఉన్నారనికాదు. కాని వెనుకబడిన కులాలవిషయం కేవలం అంతిమాత్రమే కాదు. ఎంతకాలంనుంచో అలా సంఘంలో అణుగున పడుచున్న బండలుగా ఉండిపోయిన వీరిలో ఆత్మగౌరవం, స్వప్రయత్నం, ఆత్మగౌరవం ఇలాంటివి నిరసించిపోయి ఉన్నవి. ఈవిధంగా మన సంఘంలోని ఒక పెద్దవర్గం నిర్వీర్యమైనప్పుడు, యావత్తు సమాజంమీదా ఆపలుకుబడి ఒక గుదిబండగా తయారుకావచ్చును. అందువల్లనే కొట్టలోలుక వారి సంగతి విశేషశ్రద్ధతో గమనించవలసి ఉన్నది. అది పక్షపాతం అనిపించుకోదు.

అయితే అక్కడితో ఈపున రుజ్జీవనకృషి ఆగిపోరాదు. ఏకులమత విచక్షణలేకుండా ఎక్కడ, ఏరూపంలో ఉన్నా దారిద్ర్యంపై సాగించవలసిన పోరాటం మరింత ఉద్ధృతంగా కొనసాగించవలసి వున్నది. మిగతా వారిలోని కుటుంబాలకు ఏవో కొన్ని విద్యారంగాదులలో సౌకర్యాలు కల్పించవలసి ఉన్నది. నిమ్నజాతి సమస్యకంటె ఇది జటిలమైన సమస్య. అంతకంటె అనితరసదృశమైన కృషి జరిగితేగాని ఏ కొంతైనా పరిష్కారం కానరాని సమస్య.

ఒకదానికొకటి పోటీపెట్టి వాదోపవాదాలతో కాలహరణం చేయడంవల్ల ఏ పనీ కొనసాగదు. దేనికదిగా ఈ సమస్యలు రెండూ పరిష్కృతం కావాలి. అందుకై మహత్తరమైన ప్రయత్నం జరిగాలి. అదృష్టి ప్రభుత్వానికి లేకపోలేదని శ్రీ సంజీవయ్యగారి ప్రసంగమేకాక, ఈమధ్య 'స్కూలు ఫీజు' విషయమై పేదపిల్లలకు కల్పించిన సౌకర్యాలుకూడ చాటుతున్నవి.

ఒకవేపు వెనుకబడినతరగతుల వారికి ప్రత్యేక సౌకర్యాలు కల్పించడంలో శ్రద్ధవహిస్తూనే, మిగతకులాల పేదవారికి తగిన సౌకర్యాలను కల్పించే కార్యక్రమం అమలు జరగాలి. అట్లా జరుగుతుందనే ఆశించవచ్చు.

తానుపిల్లైకు కేరళ ముఖ్యమంత్రిపదవి

ముస్లింలీగ్‌కు సభాపతిత్వం: 10 మందితో మంత్రివర్గం ఏర్పాటు

న్యూఢిల్లీ, ఫిబ్రవ 17: కేరళమంత్రివర్గంనాయకుడుగా ఉండటానికి రాష్ట్ర ప్రజాసోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ పట్టం తానుపిళ్ళైను కాంగ్రెసు అధిష్ఠానవర్గం ఆహ్వానించిందన్న వార్తలనుబట్టి, కేరళలో 'ఉమ్మడి ప్రభుత్వం' ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనపై కాంగ్రెసు, ప్రజాసోషలిస్టు నాయకుల మధ్య జరుగుతున్న చర్చలు నిన్న ఇంకో అడుగు ముందుకు వెళ్ళాయని భావిస్తున్నారు.

అయితే మంత్రివర్గంలో ముస్లింలీగుకు ఒకస్థానాన్ని ఇవ్వాలా, లేదా అనే అంశంమాత్రం ఇంకా తేలవలసి ఉంది. ఈ విషయమే కాయకులు ఇంకా చర్చిస్తూనే ఉన్నారు. ముస్లింలీగుకు మంత్రిపదవిని కట్టబెట్టటానికి కాంగ్రెసు అంతగా సుముఖంగా లేదు.

కాగా సభాపతి ముస్లింలీగుపార్టీ ప్రతినిధి శ్రీ సీహెచ్. మహమ్మద్ కోయా నేడిక్కడికి రావటంతోనే, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి, శ్రీ యస్. యస్. ఢేబర్ గార్లతో చర్చలు జరపటానికి పిలుపు వచ్చింది.

కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీ బోర్డు కేరళముఖ్యమంత్రి శ్రీ గోవిందన్‌నాయర్ గృహంలో దాదాపు రెండుగంటలపాటు సమావేశమై చర్చలు జరిపింది. కేరళ కాంగ్రెస్ కాంగ్రెస్ పక్షం నాయకుడు శ్రీ ఆర్. శంకర్ గూడా ఈ చర్చలకు హాజరైనారు.

సిద్ధాంతరీత్యా వున్న ఇబ్బందులూంగా, ముస్లింలీగర్ల మంత్రివర్గంలో చేర్చుకోటానికి కాంగ్రెసు ప్రతిఘటిస్తున్నది. అయితేలీగ్ భయపడు పక్షంగా ఎన్నిక కావటానికిమాత్రం సుముఖంగా ఉన్నట్లు తెలుస్తున్నది. ప్రజాసోషలిస్టుపార్టీకులలో ఒక వర్గం వారు, ముస్లింలీగును గూడా మంత్రివర్గంలో చేర్చాలని పట్టుపట్టుతున్నట్లు సూచనగా తెలియవచ్చింది. ఆ విధంగా, చేస్తే సమైక్య ప్రజాస్వామిక వర్గం ఇంకా బలపడుతుందని వారు వాదిస్తున్నారట.

కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు సమావేశం ముగిసిన పిమ్మట, శ్రీ శంకర్, పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఈ చర్చలు రాత్రి చాలా సేపటి వరకు జరుగవచ్చునని, విలైతే కాంగ్రెస్, పి. యస్. పి. ముస్లింలీగు పార్టీకులు సమష్టిగా ఈ రాత్రే శ్రీ పంతు సమక్షంలో సమావేశమౌతారని వెల్లడించారు.

కేరళ మంత్రివర్గ నిర్మాణాన్ని గురించి ఇంకా చర్చలు జరుపుతునే ఉన్నామనీ, ఇంకా ఒక నిర్ణయానికి రాలేదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ ఇక్కడికి వచ్చి, కేరళ కాంగ్రెస్, పి. యస్. పి. పార్టీకులతో తానుపిళ్ళై జరిపిన చర్చలను గురించి తెలిసిన మీమీట, శ్రీయుతులు సంజీవరెడ్డి, ఢేబర్, పి. యస్. పి. నాయకులైన శ్రీ అచ్యుతమేనన్, శ్రీ తానుపిళ్ళైగార్లతో సంప్రదించారు.

పది మందితో మంత్రి వర్గ నిర్మాణం

కాకతీయంగా నిర్ణయించిన ఒక ఏర్పాటును బట్టి, కేరళ మంత్రివర్గంలో 10 మంది ఉంటారనీ వారలో కాంగ్రెసునుంచి 8 మందిని పి. యస్. పి. నుంచి ఇద్దరిని తీసుకోవచ్చునని తెలియవచ్చింది. అయితే పరస్పర అంగీకారంపై ఈ ప్రాతినిధ్యం మారితే మారవచ్చు.

కేరళ మంత్రివర్గ నిర్మాణాన్ని గురించి అధిష్ఠానవర్గం, నేడే తుది నిర్ణయాన్ని ప్రకటిస్తుందని అనుకుంటున్నారు.

నిన్న జరిగిన కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు సమావేశంలో ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ, ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్‌గారు కూడా పాల్గొన్నారు.

ఈ చర్చలు రాత్రి చాలా సేపటి వరకు జరుగవచ్చునని, విలైతే కాంగ్రెస్, పి. యస్. పి. ముస్లింలీగు పార్టీకులు సమష్టిగా ఈ రాత్రే శ్రీ పంతు సమక్షంలో సమావేశమౌతారని వెల్లడించారు.

కేరళ మంత్రివర్గ నిర్మాణాన్ని గురించి ఇంకా చర్చలు జరుపుతునే ఉన్నామనీ, ఇంకా ఒక నిర్ణయానికి రాలేదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ ఇక్కడికి వచ్చి, కేరళ కాంగ్రెస్, పి. యస్. పి. పార్టీకులతో తానుపిళ్ళై జరిపిన చర్చలను గురించి తెలిసిన మీమీట, శ్రీయుతులు సంజీవరెడ్డి, ఢేబర్, పి. యస్. పి. నాయకులైన శ్రీ అచ్యుతమేనన్, శ్రీ తానుపిళ్ళైగార్లతో సంప్రదించారు.

పది మందితో మంత్రి వర్గ నిర్మాణం

కాకతీయంగా నిర్ణయించిన ఒక ఏర్పాటును బట్టి, కేరళ మంత్రివర్గంలో 10 మంది ఉంటారనీ వారలో కాంగ్రెసునుంచి 8 మందిని పి. యస్. పి. నుంచి ఇద్దరిని తీసుకోవచ్చునని తెలియవచ్చింది. అయితే పరస్పర అంగీకారంపై ఈ ప్రాతినిధ్యం మారితే మారవచ్చు.

కేరళ మంత్రివర్గ నిర్మాణాన్ని గురించి అధిష్ఠానవర్గం, నేడే తుది నిర్ణయాన్ని ప్రకటిస్తుందని అనుకుంటున్నారు.

నిన్న జరిగిన కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు సమావేశంలో ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ, ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్‌గారు కూడా పాల్గొన్నారు.

సహారాలో అణ్వస్త్ర పరీక్ష:

భారతదేశం వైపుగా అణు రజోమేఘం ప్రయాణం

అణుశక్తిసంఘం జాగ్రత్తగా కనిపెడుతున్నట్లు లోక్‌సభలో ప్రధాని వెల్లడి

వాషింగ్టన్, ఫిబ్రవరి 16: సహారా ఎడారిలో ఫ్రాన్సు జరిపిన అణ్వస్త్ర పాటవ పరీక్ష ఫలితంగా ఏర్పడిన అణు రజోమేఘం తూర్పు దిశగా టర్కీ, ఈజిప్టు, సవుదీ అరేబియా, భారత్ లవైపుగా పయనిస్తున్నదని అమెరికా వాతావరణ పరిశోధన సంస్థకు చెందిన శాస్త్రజ్ఞుడు శ్రీ రాబర్ట్ జె లిస్ట్ చెప్పినట్లు "వాషింగ్టన్ పోస్టు" నేడు ప్రకటించింది.

శ్రీ లిస్ట్ ఇంకా యిలా తెల్పారు: అణుబాంబు మేఘం రెండు భాగాలుగా విహరిస్తున్నది. మొదటి భాగ 10 వేల అడుగుల ఎత్తులోఉన్నది. అది నెమ్మదిగా తూర్పుదిశగా కొద్దిగా ఉత్తరంవైపు వంగిపోతున్నది. అది టర్కీపైగా మృత్యుధూళిని తీసుకొని పోవచ్చు.

రెండవ భాగ 10-30 వేల అడుగుల మధ్య ఎత్తున పయనిస్తున్నది. అప్పటి వాయువేగం గంటకు 30-40 మైళ్ళు దాటావుంది. మృత్యుధూళికల ఈ సుబ్బు ఈజిప్టు, సవూదీ అరేబియా, భారతలను దాటి పోవచ్చు. వర్షం కలిగితే మృత్యుధూళి భూమిపై పడుతుంది. వర్షం పడకపోతే జల్లులో కొట్టుకు పోతుంది."

లోక్ సభలో నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17 సహారాలో ఫ్రాన్సు అణ్వస్త్ర ప్రయోగంవల్ల భారతదేశంపై ఏమైనా ఫలితాలు ఉంటాయేమోనని అణుశక్తి సంస్థతో సంబంధించిన పరిశీలక కేంద్రాలు కనిపెడుతూనున్నాయని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ఇవాళ లోక్‌సభలో చెప్పారు.

ఇంతవరకూ, ఈ అణ్వస్త్ర ప్రయోగంవల్ల మనదేశానికి దుష్ఫలితాలేమీ దాపరిస్తున్నట్లు ఈ పరిశీలక కేంద్రాల వృత్తికి గానీ కూడ శ్రీ నెహ్రూ తెలియజేశారు.

ఫ్రాన్సు అణుబాంబులవల్ల ఏర్పడిన అణు రజోమేఘం భారతదేశం వైపుగా ప్రయాణిస్తుందన్న వార్తలను ఆధారంగా తీసుకొని ప్రతిపక్ష సభ్యులు శ్రీ ఎస్. డి. సోలంకి మరో ముగ్గురు విరామ తీర్మానం ప్రతిపాదింప దలచారు.

ఈ సందర్భంలో ప్రధాన మంత్రి మాట్లాడుతూ ఇలా అన్నారు: 'ఇటీవల ఫ్రాన్సు ప్రభుత్వం సహారాలో అణ్వస్త్రాన్ని ప్రయోగించడం, అనేక కారణాలవల్ల, ఇక్కడి మనదేశానికి, ఇంకా అనేక దేశాలకు ఆందోళన కలిగించింది. ఈ ప్రయోగంవల్ల, చాలా ఆఫ్రికా రాజ్యాలు ఫ్రాన్సు ప్రభుత్వానికి తమ నిరసనను తెలిపాయి. ఈ పరీక్ష జరుపకూడదంటూ పశ్చిమరాజ్య సమితిలో విజ్ఞప్తికూడా చేశాయి. కాని పరీక్ష జరిగింది. దీనివల్ల తక్షణం గుర్తుపట్టలేకపోయినప్పటికీ, పుట్టిన తెలియబడుతున్నది. కాని కొన్ని రోజులు పోతేగాని, ఇంకా ఎక్కువగా అగిపోయి, ఇంకా శాశ్వతంగా అంతరపుతాయన్న ఆలోచిస్తున్న సమయంలో మళ్లీ ఈ పరీక్షలకు దారితీయడం చాలా విచారకరం."

ఫ్రాన్సు మధ్యపెట్టుతున్న సత్యాలు

పారిస్, ఫిబ్రవరి 16: శనివారం నాడు సహారాలో ఫ్రాన్సు జరిపిన అణ్వస్త్ర పాటవ పరీక్షలవల్ల సహారా ప్రజలకుగాని, పొరుగురాజ్యాలవారికి గాని కించిత్తయినా ప్రమాదం లేదని రక్షణశాఖ నేడు ప్రకటించింది.

అణువు బాంబులు ప్రేలిన పిమ్మట జరిగిన అణుధూళి మేఘం ఎటువైపు పయనించిందనే విషయం తెలియలేదు.

ఈ పరీక్షలు జరిగిన కొద్దిగంటలలోపే మేఘాలలో నిండియిన రేడియో ధార్మికశక్తి చాలా తగ్గిపోయిందనీ, అది ప్రమాదరహితమైందనీ ప్రభుత్వ అధికారులు నిర్ణయించారని చెప్పింది కూడా.

సుదూరప్రాంతంలో ఆణురజను పడిందికాని దానివల్ల చెప్పదగినకీడేమీ లేదని రాయిటర్ వార్తా సంస్థకు వార్తలు చేరినవి.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా నరోత్తమరెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 17: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు పంథము ఇవాళ మధ్యాహ్నం 3 గంటలకు గాంధీభవనములో సమావేశమై శ్రీ నూకల నరోత్తమరెడ్డిని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులుగా ఏకగ్రీవముగా ఎన్నుకున్నారు.

సభకు ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల అధికారి శ్రీ తిక్కిమెల రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు.

ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శిని ఎన్నుకునే అధికారాన్ని అధ్యక్షుడు సభకే అప్పగించారు.

సభా కార్యక్రమాలపై ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య, మంత్రులు అల్లూరి సత్యనారాయణరాజు, పీడికల రంగారెడ్డి, నూకల రామచంద్రారెడ్డి ఆశీస్సులు లభించాయి.

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు శ్రీ నరోత్తమరెడ్డి పేరును ప్రతిపాదించగా శ్రీ పీడికల రంగారెడ్డి బలపర్చారు. మరొక అభ్యర్థి పేరు ప్రతిపాదించబడనందున శ్రీ నరోత్తమరెడ్డి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులుగా ఏకగ్రీవముగా ఎన్నికైనట్లు కార్యదర్శి సభకు ప్రకటించారు.

కార్యవర్గాన్ని నియమించే అధికారమును మాతకి అప్పగించిన తీర్మానమును శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ప్రతిపాదించారు. శ్రీ యస్. పి. దండిగల్వరాయ నాయుడు బలపర్చారు.

ఆంధ్రులు ఏకగ్రీవముగా ఎన్నిక జరుపుకొనగలరని మరొకమారి రుజువు చేసినందుకు ప్రదేశ్ కాంగ్రెసు ప్రతినిధులను తదనినుండి విరమిస్తున్న శ్రీ పీడికల రంగారెడ్డి అభినందించారు. శ్రీ అల్లూరి సత్యనారాయణరాజా కూడా ఏకగ్రీవముగా ఎన్నిక జరిపించినందుకు పక్షులను అభినందించారు.

ఎదారిలో ప్రక్క లెక్కలు నిలబడినవి ఆ నెగ్గియ తిరిగా పయనించిందని ఇర్కొన్నది. ప్రయోగం జరిగిన కొద్దిగంటలకే మేఘాలలో నిండియిన రేడియో ధార్మికశక్తి చాలా తగ్గిపోయిందనీ, అది ప్రమాదరహితమైందనీ ప్రభుణులు నిర్ణయించారని చెప్పింది కూడా.

సుదూరప్రాంతంలో ఆణురజను పడిందికాని దానివల్ల చెప్పదగినకీడేమీ లేదని రాయిటర్ వార్తా సంస్థకు వార్తలు చేరినవి.

పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ అధ్యాపకులజీతాలు హెచ్చింపు

కేంద్రప్రభుత్వ సిఫారసు అమలు

హైదరాబాద్, ఫిబ్రవరి 17 — రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కళాశాలలు, పాలిటెక్నికలలో పనిచేసే అధ్యాపకులకు కేంద్రప్రభుత్వము సిఫారసు చేసిన ప్రమాణంలో జీతాలు ఇవ్వాలని రాష్ట్రప్రభుత్వం నిశ్చయించింది.

విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు ఈ విషయాన్ని వెల్లడిస్తూ ఇందువలన అదనముగా 10 లక్షల రూపాయలు ఖర్చు కాగలదనీ, ఈ ఖర్చును భరించుటకు కేంద్రప్రభుత్వం వారు అంగీకరించారనీ తెలియజేశారు.

ఈ ఇంక్రిమెంటును వచ్చే అయిదేళ్లు ఇస్తారు.

కేంద్రప్రభుత్వం ఇస్తున్న సౌకర్యాన్ని వినియోగించుకోవాలని రాష్ట్రప్రభుత్వంవారు నిశ్చయించారనీ, రాష్ట్రంలో కొత్తకళాశాలలు ఎర్పడుతున్నందున ఈ సౌకర్యంద్వారా సిబ్బందిని రాష్ట్రంలోనే పుచుకోవలచామనీ విద్యామంత్రి చెప్పారు.

పశువైద్యశాలలకు భవనాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 16: ద్వితీయ పశుసంరక్షణ కేంద్ర సమాచారాధికారి, పశువైద్యశాలలకు భవనాలు నిర్మించాలని రాష్ట్రప్రభుత్వం సంకల్పించింది. ఆత్రూరాబాద్, మారికల్ లలో చిన్న డిస్పెన్సరీలు ఏర్పాటుచేయాలని నిశ్చయించారు. ఈ కేంద్రాలలో కొత్తగా డిస్పెన్సరీలు ప్రారంభించాలని కూడా నిశ్చయించారు.

ఆ వీ....ఇ వీ....

ఒకప్పుడు కృష్ణదేవరాయలు పెద్ద సమ్మారిలో చూచి మదకరీంద్రము డిగ్గి కేలూతియొసగి దొక్కించుకొన్నాడు. మనలో మన ముఖ్యమంత్రిగాని, మంత్రిపత్రులలోగాని అలా తిరుగాడలేరు. దారినిపోయే ఎవరో కనిపక్కటనో దొక్కించుకోగలరా? అని మనముఖ్యమంత్రి సంజీవయ్యగారు అడుగుతున్నారు.

కవులకు, పండితులకు నేడు ఆదరం తగ్గుతున్నదని ఆవేదనపడుతూ వారు ఆ ప్రశ్న వేశారు. ఇంతకూ ఆ ఆవేదనకు మూలం సాహిత్యం విలువ గుర్తించాలని. దాని అభివృద్ధికి కృషి చేయాలని. ఉదాత్తమైభావం.

కావు. సాహిత్యం పెరగాలి. బాగా పెరగాలి. అందుకుగాను చేయాలి సాహిత్యంపై అభిరుచి పెరగాలి; మంచిరచనలు ముద్రితం కావాలి; అవి బాగా కొనాలి. విద్యారామరిన్నిరచనలకు ప్రోత్సాహం ఇవ్వాలి.

కవులంకవులనో, పండితులనో, పద్యాలనించి. వారిని కాలలో ఎక్కించుకున్నా, బహుశా పాలకమో. ఒకవేళ ఎక్కించుకున్నా ఎంతసేపు ఎక్కించుకోగలరు? మన దేశంలో కవులపండితుల సంఖ్య జనాభా సంఖ్యలో ఎన్నోశతంలో పర్యవసించు లేదు కొనని దాదాపు ఏ దేశంలోనీ నీవం విద్యావంతులలో వుంటుంది. మంత్రులేమో మతిలేక్కువయిందియి పోయిరా. మతి ఎలా?

ఒకప్పుడు రాజులు, రాజస్థానాలు తప్పకవుకు, పండితులకు ఆశ్రయమిచ్చేవారు తిక్కన. ఆస్థానాలలో అక్కడి మంత్రులు, అధికారులు ఇచ్చేపోయిరి. ఇప్పుడలా కాదు. సమాజంగా విద్యావంతులు అధికారాన్నుంచి పెరిగారు. కవులూ, పండితులూ సంఖ్యలో ఎక్కువయ్యారు. రాజులు, మాని చిన్నవైనా, పెద్దవైనా. పాకెట్ సైజు ఇత్యాది విధాన మోతాదులలో నిధూ మీ గ్రంథులందూ మాయమయ్యారు. ప్రభుత్వమే, అంటే ఈ కాలంలో ప్రభుత్వ మంటే మంత్రులూ కి అధికారులే గదా, వారి సంఖ్యే మోమరీ తిక్కువయి పోయింది. ఇలాంటప్పుడు విరికి కవులకైనా, మిగతవన్నీ వదలి వేయండి కవులకు ఆదరించడం, వారికి ఆశ్రయమివ్వడం ఎలాగూ సాధ్యపడదు.

ఇప్పటికైనా పాపం మంత్రులూ వారూ ఏ తెలివిగా కనిపిస్తే కాగలో ఎక్కించుకోవడం అంతా అరుదు కాదు. వాటిలో వారు కొందరికి కాస్త్యం పడుతూ కూడ ఉంటుంది నిజమే. అందరికీ ఎక్కించుకోవడం ఎలాగూ పడదు.

కానీ అందుతో సాహిత్యం పెరిగిపోతుందా అంటే చెప్పలేము మరి! అయితే విరిమాత్రం గొంతెంగా చూస్తున్నారని తెలిస్తే, పరోక్షంగా వారంగా మా కాస్త గౌరవభావం కలిగే అంకోకం లేకపోలేదు.

ఎమయినా మనదేశంలో - అంటే తెలుగుదేశంలో రాజకీయ పాయలు సాహిత్యం, కళలు వగైరాల గూర్చి అంతగా పట్టించుకోవడం అరుదు. అసలు రాజకీయాల ద్వారానే దేశం ఒక్కమ్మడిగా స్వర్గం అయిపోతుంది. ఈ సాహిత్యం అది. కేవలం పనిలేని విలాస కళాస్వాదనమనీ భావించేధోరణి పాయకులవంటి వారిలో విస్తృతంగా వ్యాపించి ఉంటూఉంది.

ఇంతే పోయి, సాహిత్యం ప్రధాన జీవితభాగంగా గ్రహించే వారు పెరగకపోతే ఎంతైనా కుదిరినా సరే. సంజీవయ్యగారిని అభినందించవలసిందే! తప్పదు.

* * *

శ్రీ కాళేశ్వరరావుగారు చెన్నపట్నంలో మాట్లాడుతూ మతి పాంథుడు రాజకీయపంథాలు వదులుకొని వాణిజ్యవేదం అన్నారు. అంటేకాదు అందులో సాహిత్యంకూడా చేరిస్తే పరిపూర్ణమవుతుంది. వారన్నమాట ఎంతైనా నిజం.

జీవితాన

భారత అభివృద్ధికి అమెరికా సహాయం

నిరుటికన్నా రెట్టింపు ఇచ్చే అవకాశం: కాంగ్రెస్‌కు ఐక్ సందేశం

వాషింగ్టన్, ఫిబ్రవరి 16: వచ్చే జూలైనుంచి ఆరంభం అవుతున్న ఆర్థికసంవత్సరంలో బహుళదేశాల అభివృద్ధినిధి నుంచి భారత పాకిస్తాన్‌లకు హెచ్చు ఆర్థికసహాయం లభించవచ్చునని అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ చెప్పారు

వచ్చేసంవత్సరానికి 41.750 లక్షల డాలర్ల విదేశీ సహాయ కార్యక్రమాన్ని ఆమోదించవలసినదిగా కాంగ్రెసుకు పంపిన ఒక ప్రత్యేక సందేశంలో అధ్యక్షుడు అభ్యర్థించారు. శాంతి పరిరక్షణకు పరస్పర భద్రతా కార్యక్రమము అవసరమన్నారు.

భారతపాకిస్తాన్‌లకు అనుగుణంగా ఇప్పుడు ఎంతమొత్తం ఇచ్చేదీ త్రిశ్రీ ఐసెన్‌హోవర్ సూచించలేదు. కాని అవధికరాలు తెలుపుతున్నదానిని బట్టి భారతదేశానికి నిరుడు ఇచ్చినదానికంటె ఈసంవత్సరం రెట్టింపు సహాయం లభించవచ్చునని తెలుస్తున్నది.

తమ సందేశంలో అధ్యక్షుడు ఇంకా తూర్పుదిశగా పేర్కొన్నారు. "ఆఫ్రికా ఖండంలో అంగోలాను ముఖ్యంగా సహారాకు దక్షిణంగాఉన్న ప్రదేశాలలో ప్రజలు స్వపరిపాలనను హెచ్చుగా స్వీకరిస్తూ ఉన్న అంశాన్ని అమెరికా గానీ, ఇతర ప్రపంచంగాని గుర్తించకుండా ఉండలేవు. అదిఅంతా తప్పించుకోలేని విషయం. సుదూరమైన ఈ ప్రాంతాన్ని గురించి స్వేచ్ఛాప్రపంచం పూర్తి శ్రద్ధవహించి స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు లభించిన అప్రాంతాలయొక్క సంస్థలకు ఆర్థికస్వస్థతకు సహాయంచేయవలసి ఉంది."

సహారాకు దక్షిణంగాఉన్న ఈప్రాంతంలో విద్య, శిక్షణల అభివృద్ధికోసం అధ్యక్షుడు 2 కోటిడాలర్లను ఈప్రత్యేక సహాయ కార్యక్రమాలలో చేర్చారు అధ్యక్షుడు కోరిన మొత్తం సహాయంలో 200 కోట్ల డాలర్లు సైనికసహాయానికి నిర్దేశించబడ్డవి. కేటాయింపుకు చేయూతనిచ్చే కార్యక్రమాలకు 7240 లక్షల డాలర్ల సహాయాన్ని శ్రీ ఐసెన్‌హోవర్ కోరారు. నిరుడు కోరిన మొత్తంకంటె ఇది 1110 లక్షల డాలర్లు అధికం.

ప్రత్యేకసహాయానికి 2680 లక్షల డాలర్లు, పరస్పరసాంకేతిక సహాయానికి 1725 లక్షల డాలర్లను అధ్యక్షుడు అభ్యర్థించారు.

విశ్వరాజ్యసమితి సాంకేతిక సహాయ కార్యక్రమాలకు 881 లక్షల డాలర్లనుగా లాటిన్ అమెరికాదేశాలతో ఇంకా విస్తృతమైన పరస్పర కార్యక్రమానికి అదనంగా మరో 15 లక్షల డాలర్ల సహాయాన్నికూడా విరు కోరారు. బహుళ దేశాల అభివృద్ధి కార్యక్రమాలకు ఇచ్చే ఋణ సహాయనిధికి (డి. యల్. యఫ్) 70 కోట్ల డాలర్లను అడిగారు.

చిన్న పేలయినా ఎంతో ముఖ్యమయిన సమితి పిల్లలనిధి తదితర కార్యక్రమాలలో పాల్గొనడానికి వీలుగా అదనపు ఖర్చుల నిధికి 750 లక్షల డాలర్లు, 1010 లక్షల డాలర్లను ఐసెన్‌హోవర్ అభ్యర్థించారు.

ఈ పరస్పర భద్రతా కార్యక్రమాన్ని కొత్తదిశలో ఒక జాతీయ విధానంగా, అమెరికా ప్రజలలో అధిక సంఖ్యాకులు బలపరుస్తున్నట్లు అధ్యక్షుడు తెలిపారు.

అయితే అధ్యక్షుడు ఎన్నిక జరుగనున్న ఈ సంవత్సరంలో విదేశీ సహాయ కార్యక్రమాన్ని తగ్గించటానికి గట్టి ప్రయత్నాలు జరుగగలవని మూడవలు కాగా నే పేర్కొన్నారు.

కమ్యూనిస్టు సవాలు

సహాయానికి సంబంధించిన ఈ కమ్యూనిస్టు కూటమి అంతర్జాతీయ సమస్యలపై కమ్యూనిస్టు అధిపత్యాన్ని విస్తరింపచేయటానికి బ్రహ్మాండమైన ఈకమ్యూనిస్టు కూటమి అంతర్జాతీయ సమస్యలపై, రెవెన్, లావోస్, భారత సరిహద్దులలో జరుగుతున్న సంఘటనలనుబట్టి ఋజువు అవుతున్నది.

పోర్కులో బలెయిందిరి నిరంకుశంగా పాలించిన్నప్పుడు ఈ కమ్యూనిస్టు ప్రమాదం పెరిగింది. మన దేశమున్నను, మిగతా స్వేచ్ఛా దేశాలన్నిటిలోను గమనించి వివిధ భద్రతా కార్యక్రమాలద్వారా మన సైనికసహాయ కార్యక్రమాన్ని ఇదివిధంగా కొనసాగించవలసిన అవసరం ఏర్పడుతున్నది." అని అధ్యక్షుడు స్పష్టంచేశారు.

గత రెండేళ్లలోను, దక్షిణాసియాలోని మహాద్వీపదేశాలైన భారత పాకిస్తాన్‌లకు ఈ అభివృద్ధినిధిలో ఎక్కువ భాగం పరంగా పోతున్నదంటూ, ఆదేశాలలోని 50 కోట్ల పైచిలుకు ప్రజలు, తాము యథేచ్ఛగా ఎన్నుకున్న సంస్థలను అభివృద్ధి పరుచుకోటానికి దృఢసంకల్పంతో కృషి చేస్తున్నారనీ, వారికి సహాయం చేస్తున్న ఇరుదేశాలతో తాము కూడా కలిశామనీ అధ్యక్షుడు తెలిపారు.

సింధు నదీజలాల అభివృద్ధి పథకం

తరువాతి సింధునది జలాల అభివృద్ధి పథకాన్ని ప్రస్తావించి అధ్యక్షుడు ఇంకా యిలా అన్నారు. సింధునది జలాల పంపిణీని గురించిన వివాదం భారత పాకిస్తాన్‌ల మధ్య ఒక కాలంగా నలుగుతున్నది. ఈ క్లిష్ట సమస్యను పరిష్కరించటానికి ప్రపంచ బ్యాంకు అధ్వర్యంలో జరుగుతున్న కృషి చాలా వరకు ఫలోన్ముఖం అయిందనే చెప్పవచ్చు. ఈ కృషి ఇట్లా సఫలం కావటాన్ని దక్షిణాసియాలో పరస్పర అవగాహనకు ప్రధానమైన పరిణామంగా భావించవలసి ఉంటుంది. ఈ ఉభయ దేశాల అభివృద్ధికి సంబంధించిన ప్రధాన సమస్యలు ఈ పథకంలో ఇమిడి ఉన్నాయి. అక్కడి వ్యవసాయము, ఆహార పంటలు, ఇంకా అప్రాంతంయొక్క ఆర్థిక వ్యవస్థకు ఆధారభూతమైన యీ జలాలను న్యాయసమ్మతంగా పంపాదించి, పంపిణీ చేయటానికి అనుగుణంగా ఈ పథకం రూపొందాలి.

అలాంటి అభివృద్ధి ప్రణాళిక పై త్వరలోనే ఒక ఒడంబడిక కుదురగలదని ఆశించబడుతున్నది. దక్షిణాసియా పలు దేశాలు, ఈ అభివృద్ధి ప్రణాళికకు సహాయం చేయటానికి సమ్మతించినప్పుడే అది సఫలం కాగలదు. ఇతరుల సహాయం అపేక్షించకుండా స్వయంగా ఆ దేశాలు, ఈ ప్రణాళికను నిర్వహించటం సాధ్యంకాని పని అని శ్రీ ఐసెన్‌హోవర్ విశదం చేశారు.

రైల్వే రవాణా రేట్లు హెచ్చింపు

(1 వ పేజీ తరువాయి)

1121½ కోట్ల రూపాయలలోను, 872 కోట్ల ఖర్చు యి వుంటుంది. ద్వితీయ ప్రణాళికాంతానికి మిగిలిన సొమ్ము, కూడా ఖర్చుపెట్టకలుగుతామని ఆశిస్తున్నాను.

ఈ సాలు 7 శ్రేణులను 700 మైళ్ళ దూరం జంటమార్గాలు వేయడం పూర్తి అయివుంటుంది. మరి 600 మైళ్ళలో కొత్త మార్గాలు నిర్మించి వుంటారు. ఇంకా 600 మైళ్ళలో రైలుమార్గాల నిర్మాణం జరుగుతూ వుంటుంది. మరి దాదాపు 900 మైళ్ళలో రైలు మార్గాల నిర్మాణం సంధ్యాళలో సర్వేలు జరుగుతున్నవి.

ఖుర్గపూర్ - తాతానగర్ సెక్షన్‌లో ఒవర్ హెడ్ యంత్రశక్తిగల అమర్చడానికి ప్రయత్నాలు జరుగగలవు ముందు సంవత్సరానికి అన్ని పనిస్థితులు ఆశాజనకంగా వున్నవి. తత్ఫలితంగా వచ్చే సంవత్సరంలో 170 లక్షల టన్నుల అదనంగా సరుకులను రైల్వేలు చేరవేయగలవని విశ్వసిస్తున్నాను. ప్రణాళికాంతానికి మొత్తం 1620 లక్షల టన్నుల సరుకును చేరవేయగలగాలనే లక్ష్యంతిప్పు సరిపోగలదు. ప్రయాణాల సంఖ్య కూడా ప్రణాళిక ఆశించినట్లుగానే నూటికి 15 శాతంలు పెరగగలదు.

ద్వితీయ ప్రణాళికలో దాదాపు 90 కోట్ల రూపాయల వరకు, విదేశీ ద్రవ్యం అదాయం అయినట్లు అంచనా వేయబడ్డవి.

తృతీయ ప్రణాళిక

తృతీయ ప్రణాళికలో రైల్వేల అభివృద్ధి పారిశ్రామిక, వ్యాపారసాయి కౌశలాభివృద్ధిపైన ఆధారపడి ఉంటుంది. అది స్పష్టంగా తేలేవరకు రైల్వేల ప్రణాళికను నిర్ణయించడం సాధ్యం కాదు. ఈ విషయాలన్నీ ప్రణాళికా రచనా సంఘం పరిశీలనలో వున్నవి.

ఆర్థికస్వస్థతను త్వరితగతిని పటిష్టం చేయడంలో భారీపరిశ్రమలు ప్రధాన పాత్ర వహించవలసి ఉంటుంది. రైల్వేలు కూడా ఆర్థికాభివృద్ధి కృషిలో తమ పాత్రవహించగలవు. అదివరకు బాధ్యతలు వహించినదానికంటే రైల్వేలు ఇకనుదీయబోవని ఇందుమూలంగా హామీ యిస్తున్నాను.

రైళ్ళ వేళలు

గూడ్సు బండ్లు వేళలకే గమ్యం చేరుతున్నవని, రైల్వే పరిపాలన మరింత అభివృద్ధి చెందగలదనే నూడ్సు బండ్ల నిర్వహణ పద్ధతి కూడా యింకా అభివృద్ధి చెందగలదని శ్రీ జగ్‌జీవన్ రామ్ పక్కొణించారు.

రైళ్ళు రాకపోకలు కూడా నిర్ణయించబడిన వేళలకు జరిగేటట్టు కొన్ని కట్టుదిట్టాలు చేశామని, 1959 ఏప్రిల్, అక్టోబరు మధ్య వేళల పాటింపులో చాలా మెరుగు కనిపించిందని చెప్పారు.

అగుబాటు రిజర్వునిధిని తగినంతగా ఏర్పాటు చేయవలసిన అగత్యాన్ని తాము గుర్తించామని, ఈ పారి జరిగే క్వినక్వెన్నియల్ కమిటీ సమావేశంలో ఈ విషయం చర్చకు రాగలదని చెప్పారు.

రిజర్వు రిజర్వుఫండులో ఎట్టి లోపాలు లేదని ఇంగులో నిల్వ దాదాపు 58 కోట్ల రూపాయలు వుండగలదని తెలియజేశారు.

కేంద్ర వేతన నిర్ణాయక సంఘం సిఫారసుల అమలువల్ల ఏటా అదనంగా 18 కోట్ల రూపాయలు ఖర్చు కాగలవన్నారు. ప్రభుత్వనిర్ణయాలను పరిశీలనతో త్వరగా అమలు జరిపేందుకు ప్రత్యేకమైన ఏర్పాట్లు జరుగుతున్నవన్నారు. ఈ సంవత్సరంలో మటుకు ఆదాయపుసొమ్ము చెలింపులు సాధ్యం కావన్నారు.

చిల్లరపద్దుల ఆదాయం

"సవరించిన అంచనాల పద్ధతిలో నే చిల్లర పద్దుల కింద రు 10 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా. సరుకుల రవాణాలో వచ్చే చిన్న చిన్న మార్పులను దృష్టిలో పెట్టుకుని లెక్కవేస్తే ఇప్పటి ఛార్జీలు సరుకు రవాణా పద్దులలో 1960-61 లో మొత్తం రు 450.50 కోట్లు వస్తుందని అంచనా. మామూలు నిర్వహణ ఖర్చులకు ఈ యేటి పద్దులలో కేటాయించిన రు 391.92 కోట్లు కాక అదనంగా రు 24.98 కోట్లు కేటాయించగా 1960-61 లో నిర్వహణ ఖర్చు రు 826.90 కోట్లని అంచనా. 1959 మార్చి మొదటి తేదీనుంచి 1961 మార్చి 31 వరకూ పరిశ్రమల సంఘం సిఫార్సులను అమలు జరిపితే అయ్యే ఖర్చుకూడా ఇప్పటి నిర్వహణ ఖర్చులో అదనంగా కేటాయించిన మొత్తంలో ఉన్నది. రైలుమార్గాలలో కష్టనష్టాల పద్దున రు 1 కోటి కేటాయించాము. బాకీ సరుకు రవాణా ఛార్జీలను పెంచారు కనక రు 18.86 కోట్లు అదనంగా నిలవ కనిపిస్తోంది. సరుకు రవాణా ఛార్జీలు పెంచినందువల్ల అదనంగా వచ్చే ఆదాయం రు 28.47 కోట్లు. సరుకు రవాణా పెరిగినందున ఖర్చు కూడా ఎక్కువవుతోంది. 1960-61 లో మరమ్మత్తులకు రెవెన్యూ ఖాతాలో రు 14 కోట్లు కేటాయించారు.

బడ్జెట్‌లో మిగులు

వేతనాల సంఘం సిఫార్సులను అమలు జరిపేందుకు అయ్యే ఖర్చంతా పోగా అభివృద్ధి నిధికి ఇచ్చేందుకు రు 4.5 కోట్లు మాత్రమే బడ్జెట్‌లో మిగులుతుంది.

సరుకు రవాణా ఛార్జీల పద్ధతిని పరిశీలించేందుకు నియమించిన సంఘం సిఫార్సులను పరిశీలించామని మంత్రి చెప్పారు. ఆ సిఫార్సులను అమలు జరపాలని నిర్ణయించామనీ అగుకు అవసరమైన శాసనాన్ని త్వరలో తీసుకురావాలని నిర్ణయమైనదని కూడా అన్నారు.

ఖర్చులు ఎక్కువైనందువల్ల సరుకు రవాణా ఛార్జీల అగు పద్దుబాట్లు చేయకపోవడం సాధ్యపడదని మంత్రి వివరించారు.

అమలులో ఉన్న సరుకు రవాణా ఛార్జీల పరిశీలనకు నిర్ణయమైనసంఘం సిఫార్సులనుగురించి ప్రకటనచేసే సందర్భంలో మంత్రి ఇట్లా అన్నారు; మొత్తంమీద సరుకు రవాణా ఛార్జీలను నూటికి రు 18 లు పెంచవలసి వస్తోంది. ఈ సంఘం సిఫార్సుచేయగా, వస్తువుల ధరలు మరీ పెరగకుండా ఉండేందుకు ఈ ఛార్జీలను నూటికి రు 5 లు మాత్రమే పెంచాలని నిర్ణయించారని వివరించేశాను ప్రస్తుతి పరిస్థితులకు అనుగుణంగా ఎగుమతి, ఖనిజాలు సైనికావసరాలకూ, తిపాలాళ ఖనిజాలు రైల్వేశాఖ అవసరాలకూ రవాణా అయ్యే సరుకులూ కాక మిగతా అన్ని సరుకులకూ, బొగ్గుకూ ఇప్పటి రవాణా ఛార్జీకాక రూపాయికి రవయా పైసాల అదనంగా వసూలు చేయాలని నేను ప్రతిపాదిస్తున్నాను. అంటే మణుకు రవయా పైసాలకంటే తక్కువే అదనంగా ఖర్చు తేలుతుంది. కేరుకు అదనంగా పడే ఖర్చు రవయా పైసాలో ఎనిమిదోవంతుంటుంది."

"కావాలని ప్రయత్నించే ఈ హెచ్చింపును వీలైనంతవరకూ తగ్గించాను."

పనులూ, యంత్రాలూ, రైలు పెట్టెలవంటి వాటికి ఖర్చు రు. 222.81 కోట్లని అంచనా. ఇందులో రైలు పెట్టెలవంటి వాటి ఖర్చు రు. 79.06 కోట్లు యంత్రాలూ, కర్మాగారాలకి రు. 4.64 కోట్లు. కొత్త రైలు మార్గాలను వేయడం కొన్ని మార్గాల పునర్నిర్మాణ, పనులకు రు 55.86 కోట్లు, తీసివేసిన మార్గాలను మళ్ళీ వేసే పనులకు రు 27.20 కోట్లు, మంత్రుతులు వంటి వాటికి రు 54.80 కోట్లు కేటాయించారు. రోడ్డు రవాణాలో పెట్టుబడికి రు 1.75 కోట్లు కేటాయించారు.

రైలుప్రయాణీకుల సౌకర్యాలకు రు 2.20 కోట్లు, రైల్వేశాఖ ఉద్యోగుల సౌకర్యాలు, నివాసగృహాల నిర్మాణానికి రు 9 కోట్లూ కేటాయించారు.

రైలుమార్గాలలో బొగ్గు వాడకంలో దుబారా తగ్గించే సందర్భంలో 1958 లో నిపుణులసంఘం చేసిన సిఫార్సులలో 4 తప్పు మిగతా అన్నింటినీ ప్రభుత్వం ఆమోదించింది. తీసుకోగలంగా అవసరమైనయేర్పాట్లు రైల్వే శాఖ చేసింది. గనులు పట్టుచేసే బొగ్గు నాణ్యాన్ని పరిశీలించేందుకు రైల్వేశాఖ అధ్వర్యంలో తనిఖీ సంఘాన్ని ఏర్పాటు చేస్తున్నారు. బొగ్గులో మలీలేకుండా కుదిచేసి కేంద్రాలను నిలైనంతత్వరగా పెలకొల్పడం అవసరమని మంత్రి అన్నారు. బొగ్గు పొదుపుగా వాడేందుకు పిలగా చేసిన ఏర్పాట్లను వివరించారు.

విదేశాలనుంచి సహాయం

విదేశాలనుంచి వచ్చే సహాయం పంకతిని వివరించుతూ అమెరికా అభివృద్ధి ఋణ నిధినుంచి ఇంకా రు కోట్ల డాలర్లు అప్పు లభించేవిషయమై సంప్రదింపులు దాదాపు పూర్తిఅయినవని మంత్రి చెప్పారు.

1958 సెప్టెంబరులో ప్రపంచబాంకు నుంచి వచ్చిన 8 కోట్ల 50 లక్షల డాలర్లు పూర్తిగా వినియోగమయినవని, మరో రు కోట్ల డాలర్ల అప్పు మాత్రమే 1959 జూలైలో ప్రపంచ బ్యాంకుతో సంప్రదింపులు జరిగినవి.

స్వయం సంపూర్ణతను సాధించాలనే ఆశయంతో రైల్వేశాఖ కృషిచేస్తోందని మంత్రి వివరించారు. చిత్తరంజన్ రైలు ఇంజన్ల కర్మాగారంలో, 7,000 టన్నుల ఉక్కు ఉత్పత్తి కేంద్రాన్ని నెలకొల్పుతున్నారు. మున్ముందు ఆ కేంద్రంలో 10,000 టన్నుల ఉక్కు తయారయ్యే అవకాశాలు ఉంటవి.

చిత్తరంజన్ కర్మాగారంలో ఈ యేడు 178 ఇంజన్లూ, వచ్చేయేడు 168 ఇంజనూ తయారవుతవి. వెల్లోనుంచి ఈ యేడు నంద ఇంజన్లూ, వచ్చేయేడు నంది ఇంజన్లూ వచ్చేసూచన లున్నవి. 1958 ఏప్రిల్ మొదటి తేదీనుంచి 1960 మార్చి 31 దాకా వెల్లోకు పంపించే ఒక్కొక్క ఇంజనుకు రు 8,74 984 లు వస్తవని రైల్వేమంత్రి అన్నది. రు 8,92,861 లు కావాలని వెల్లో అధికారులు అన్నారు. ఈ వ్యవహారం పరిశీలనకు నియమించిన నిపుణుల కమిటీ రు 8,60,917 ధర సూచించారు.

రైలుపెట్టెలవంటివాటి ఎగుమతి

దేశానికి కావలసిన నిలవ ఆదిరితో పనిచేసే రైలుఇంజన్లు దేశంలోనే తయారవుతున్నవంటూ మంత్రి ఇట్లా చెప్పారు: "ఈ విషయంలో విదేశాల మార్కెట్లకు మనం వెళ్లేస్థితి వచ్చింది. మనం తయారుచేసే ఇంజన్లు నాణ్యమైనవి. ధర అంత ఎక్కువగా లేదు. వాగన్లూ, రైలుపెట్టెల విషయంలో కూడా మనం స్వయం సమృద్ధిని సాధించాము. వీటిని కూడా విదేశాలకు ఎగుమతి చేయవచ్చు."

1958-59 లో రైల్వేశాఖ కొనగోళ్ళను పరిశీలించితే ముడిసరుకులూ, పరికరం ఉక్కువిడా మొత్తం కొనుగోళ్ళలో దిగుమతులు నూటికి 10 శాతంలు మాత్రమే అవుతాయి. చిన్న పరిశ్రమలలో తయారయ్యే కొన్ని వస్తువులు మాత్రమే నిధిగా కొనవలసి వచ్చినదనీ రైల్వేలను ప్రభుత్వం కోరింది.

పరోపకారి పేర్చుకోండి

ఇంటిలో పేర్చుకొని డాక్టరు కండి. పరీక్షింపబడిన మా పంచదండి డిప్లామా పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితము Indian Institute of Homeopathy, (H-45) Goal Bagh, Amritsar.

రోజా పుష్ప లేహ్యము

అతిసారం, గర్భస్రావం, మలబద్ధకం, హార్మోనుల సక్రమంగా విరోధము తీర్చక కలిగించును. 15 తులాలకు రు 1-4-0 పోస్టేజి రు 1-1-0 మా క్యాటలాగు, కాలెండరు ఉచితం.

పి. శి. వీ. అండు కో, ఆయుర్వేద నమాజం. పెరికిపి, నెల్లూరు జిల్లా.

పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ పరిస్థితుల దర్శనముగురించిన్నీ మీరు తెలుసుకోవగోరినట్లయితే ఒక పూవుకొరకు పైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయుటేగాని, మీ పరిస్థితుల వివరములున్నూ, మీ పరిస్థితుల చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి. జ్యోతిష శాస్త్రములోని రహస్యగణితము మూలముగా మేము గణించి, మీరు కొన్నట్లు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అక్రమద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మూసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి.పి.గా పంపగలము. (వి.పి.చార్జీలు ప్రత్యేకం) సమగ్రగ్రహము లేదా పూవు రెండుల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూవీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనియెడల పైకమువాపసు. ఒక పారిపరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. DevDutt Shastri, Raj Jyotishi (AP-3) Jullundur City.

KG +Y.K.K.= గొప్ప నాణ్యమైన జీప్ ఫాజనర్స్

- "YKK" వారి మెషీన్లన్నూ, "YKK" వారివద్ద తరిచి రైన యిద్దరు నిపుణులన్నూ అక్కడికి చేరారని చెప్పటానికి మాకు సంతోషంగా ఉంది.
- ఇప్పటినుంచి ప్రవరంచములోని అత్యంత ఉత్కృష్టమైన వాటితో మా నాణ్యత పరిశీలనగలదు.
- మా ఉత్పత్తి "YKK" వారి దినమునకు 200 మైళ్ల ఉన్నతితో సమానము కాకపోయినా. పెరుగుతున్న మా "KG" స్టార్ జీప్ ఫాజనర్ గిరాకిని ఎదుర్కోగలము.

కెన్ గ్వాన్ కంపెనీ కలకత్తా ప్రైవేట్ లిమిటెడ్.
5వి. క్లైవు రూట్ స్ట్రీట్. కలకత్తా పో. బా. 2290
దక్షిణ ఇండియా ఏజెంట్లు:
మెసర్సు కే. ఆర్. & కంపెనీ
40, చిన్నతంబి వీధి, మద్రాసు-1.



రేపర్ మీద Parle's మార్కు చూసి కొనండి
పార్లే ప్రోడక్ట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ ప్రైవేట్ లి., బొంబాయి-24

39 సంవత్సరములుగ ఖ్యాతి నొందినది



కృష్ణవేణి
ప్రియమైన ఇంకు అందరిచేతా ఆదరింపబడును.
Sole Distributors
NATIONAL PRODUCTS SYNDICATE, MADRAS 21

శ్రీ కాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానం.

కాళహస్తి, చిత్తూరు జిల్లా.

మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు ది. 20.2.60 లగాయతు ది 8-3-60 వరకు జరుపబడునుగాన యాత్రస్థులు భక్తులు విచ్చేసి శ్రీ స్వామివార్ల అనుగ్రహము పొందుదురు గాక.

25-2-60 మహాశివరాత్రి, నందిసేవ పుష్పయజ్ఞము లింగోద్భవ అభిషేకదర్శనము.
26-2-60 రథోత్సవము.
27-2-60 శ్రీ స్వామివార్ల కళ్యాణ మహోత్సవము.
29-2-60 కైలాసగిరి ప్రదక్షిణోత్సవము.

ఎ. బలరామరెడ్డి, M. P. సలహాసంఘ అధ్యక్షులు.
డి. సుబ్రహ్మణ్యశాస్త్రి, వంశపారంపర్య ట్రస్టీ.

రాజ్యసభ సభ్యత్వం: 76 మందికి గడువు పూర్తి

మార్చి 24 న 72 స్థానాలకు ఎన్నిక: రాష్ట్రపతిచే మరో నలుగురి నియామకం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16: రాజ్యసభ సభ్యులలో 76 మంది పదవీకాలం ఏప్రిల్ 2 తేదీతో పూర్తిఅవుతుంది. వీరిలో 12 మంది ప్రతిపక్షాలవారు 4 మంది స్వతంత్రులు పోటీ చేయబడినవారు వున్నారు. రాజకీయపార్టీ పక్షాలలో మూడోవంతు సభ్యుల పదవీకాలం పూర్తిగా వాలన్న రాజ్యాంగ నిబంధన వలన పరిస్థితి ఎన్నికలు జరుగుతాయి. ఆంధ్రలో 6 మందికి పదవీకాలం పూర్తవుతుంది. వీరిలో శ్రీయుతులు చెరువాడ గోపాలరెడ్డి, అల్లూరి సత్యనారాయణరాజు కూడా వున్నారు.

మిగతా రాష్ట్రాల వివరాలు: మహారాష్ట్ర 6, బొంబాయి 5, అస్సాం 8, బీహారు 7, కేరళ 3, మధ్యప్రదేశ్ 5, మైసూరు 4, ఒరిస్సా 4, పంజాబ్ 4, రాజస్థాన్ 5, ఉత్తరప్రదేశ్ 11, పశ్చిమబెంగాల్ 5, ఢిల్లీ 1 మణిపూరు 1.

ఎన్నిక జరుగవలసిన 72 స్థానాలకు, కాబినెట్ సభ్యులు, ఢిల్లీ, మణిపూరు, పోటరు నియోజకవర్గాలు, ఈ ఎన్నికలలో పాల్గొనవారు. మార్చి 24 న పోలింగు.

నామినేట్ చేయబడిన సభ్యులు: శ్రీయుతులు మోటూరు సత్యనారాయణ, పృథ్వీరాజ్ కపూర్, కె. యం. పణిక్కర్, ఎ. ఆర్. వాడియా. వీరు నలుగురూ కూడా పదవీ విరమణ చేస్తారు.

శ్రీ సత్యనారాయణరాజు ఆంధ్ర మంత్రివర్గంలో చేరారుగనుక ఎలాగూ రాష్ట్రశాసనసభకు పోటీచేయాలి. పోతే తతిమా నలుగురు కేంద్ర మంత్రిమండలి సభ్యులనూ తిరిగి నామినేట్ చేసే అవకాశాలున్నవి.

పదవీ విరమణచేసే ప్రతిపక్షాలవారిలో శ్రీ బసవపున్నయ్య, మరో 5 మంది ఆంధ్ర కమ్యూనిస్టులు వున్నారు.

నామినేషన్ల దాఖలుకు మార్చి 4 ఆఖరుగడువు. పరిశీలన 7 న జరుగుతుంది ఉపసంహరణకు గడువు మార్చి 10.

రాష్ట్ర కాంగ్రెస్ సూచించిన పేర్లకు ఆమోదం

హైదరాబాద్, ఫిబ్రవరి 17: రాజ్యసభలో మార్చిలో ఏర్పడనున్న ఖాళీలకు ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికలసంఘం వారు సూచించిన అభ్యర్థుల పేర్లను కేంద్ర కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు ఆమోదించింది.

కేంద్ర ఆదాయ, పౌర వ్యవహారాల మంత్రి డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి, మీర్ అక్బరీ ఆలీఖాన్, డాక్టరు కె. యల్. నరసింహారావు, కె. పున్నయ్య, శ్రీ కె. సి. వాగీశ్వరెడ్డి పేర్లను ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘం వారు సిఫార్సు చేశారు.

నామినేషనులు దాఖలు చేయుటకు గడువు మార్చి 4 ఆఖరుమైతే పోలింగ్ మార్చి 24 తేదీన జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ నుండి రాజ్యసభకు ఆరుగురిని ఎన్నుకోవలసివుంది కాని కాంగ్రెసు పక్షము అయిదు స్థానములకు మాత్రము పోటీ చేయవలచారు.

కొత్త పద్ధతులు



మంచి నాణ్యం కలిగిన వస్త్రాలు తయారుచేయడానికి వీలుగా మన చేనేత కళాకారులు ఈనాడు క్రొత్త పద్ధతులు అవలంబిస్తున్నారు. నూలుకు రంగు వేయడానికీ, తయారైనబట్టను మృదువుగా, అందంగా చేయడానికీ. వివిధ రాష్ట్రాలలో అదివరకే వున్న 372 రంగుపూత కేంద్రాలు, 41 నమూనా రచన కేంద్రాలకు తోడు, ప్రస్తుతం ఏడు ఫినిషింగ్, కేలెండరింగ్ యంత్రాలు ఏర్పాటుచేయబడినాయి.

చేనేత పరిశ్రమ

భారత ఆర్థిక వ్యవస్థలో ఒక కీలక పరిశ్రమ
ఆల్ ఇండియా హాండ్‌లూమ్ బోర్డు
పోస్టు బాగ్ నెం. 10004, బొంబాయి-1

DA 59/418

బాధ నివారణకు సంతోషమగు విధానము



- నోపిన్ తక్కటి వేడి నిచ్చి బాధను మాన్పును—హాయి లేకుండా చెమటలు కారునట్లు కాదు.
- నోపిన్ శరీరమును మార్చి బొబ్బలు పొక్కనివ్వదు. మందులు ఎల్లప్పుడు వాడు అలవాటు చేయదు.
- నోపిన్ చేయు విధానము ప్రఖ్యాత వైద్యుల చేత విజ్ఞాన పేత్రంచేత చేయబడి, ఎల్లప్పుడు తాజాగా నీలు వేసిన ట్యూబులలో మండును.

ఎల్లప్పుడు ఒక నోపిన్ ట్యూబును అందుబాటులో ఉంచుకొనుడు
సుందరమైన నొప్పి, తలనొప్పి, బెణుకు, గుండె జలుబు, మొ. వాటినుండి సత్వర విముక్తి నిచ్చును.

నోపిన్

డీ కలకత్తా కెమికల్ కం. లిమిటెడ్, కలకత్తా—29.
1918 నుండి దేశమును సేవించుచున్నది.

దక్షిణ ఇండియా ఆఫీసు: 5/149, బ్రాడ్వే, మద్రాసు-1.

కేంద్ర వేతనసంఘ సిఫార్సులపై ప్రభుత్వ నిర్ణయం

లోక్‌సభలో ఆర్థికమంత్రి సమర్థన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17: వేతన సంఘం సిఫార్సులపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్, లోక్‌సభలో నేడు గట్టిగా సమర్థించారు. ఉద్యోగుల కోర్కెలను, జీతాలు పెంచుకోవడం తను బాగా పరిశీలించి మోదటనే నిర్ణయాలు తీసుకోవటం జరిగిందని శ్రీ దేశాయ్ చెప్పారు.

వేతనసంఘం నివేదికను పరిశీలించి అన్న శ్రీ టి. టి. యస్. మీనన్ ప్రతిపాదనపై జరిగిన చర్చలో జోక్యంచేసుకుంటూ ఆర్థికమంత్రి ఇంకా ఈవిధంగా చెప్పారు.

'ప్రభుత్వం ఆలోచించిన అంశాలను పరిశీలిస్తే మేము సూచించిన ప్రజలతో ఉదారంగా వ్యవహరించిందని నిస్పక్షపాతంగా చూచే ఏ వ్యక్తయినా శ్రీ చెప్పడు.

కేంద్రప్రభుత్వోద్యోగుల జీతభత్యాలు పెరిగినవి కాబట్టి, ప్రభుత్వరంగాలలోని కంపెనీలు, కార్పొరేషన్ల ఉద్యోగుల జీతభత్యాలుగూడా పెంచాలనటంలో అర్థంలేదు.

కంపెనీలు, కార్పొరేషన్ల ఉద్యోగులు కేంద్రప్రభుత్వోద్యోగులు కాదు. తమ సొంతం జీతభత్యాలను నిర్ణయించే అధికారం ఆయా సంస్థలే ఆలోచించాలి.

రాష్ట్రకేంద్ర ప్రభుత్వోద్యోగుల జీతభత్యాలమధ్యగల అంతరాన్ని గ్రహించే విషయంలో ప్రభుత్వం జాగ్రత్తగా దృక్పథంతో వ్యవహరించాలి. ఈ అంతరం చాలాకాలంనుంచీ ఉంటున్నది. సంపత్సమృద్ధిమైన అమెరికా, కెనడా లాంటి దేశాల్లోగూడా ఈ వ్యత్యాసం కనిపిస్తున్నది.

ఈ అంతరాన్ని తగ్గించాలనే ప్రభుత్వంమాడా ఉద్దేశిస్తున్నది. అయితే ఆ అంతరాన్ని వంటనే తగ్గించటం సాధ్యంకాదు.

ఆయా రాష్ట్రాల పరిస్థితులు మెరుగైనప్పుడు ఆ రాష్ట్రప్రభుత్వోద్యోగుల జీతభత్యాలు పెరుగుతే ఆశిస్తున్నాను.

15 శాతం కార్మిక పరామర్శం చేసిన సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించలేదు. కాబట్టి అది ప్రభుత్వాన్ని బద్ధం చేయదు.

కనీసవేతనం రు 125 ఉండాలన్న కోరికను ఆమోదించే విల్లేదు. కేంద్రప్రభుత్వోద్యోగుల కనీసవేతనం ఎంత ఉండాలి అనే అంశాన్ని పరిశీలించేటప్పుడు దేశంలోని కోట్లకొలది ఇతర ప్రజల ఆదాయాన్ని గురించిగూడా యోచించవలసి ఉంటుంది. ప్రభుత్వోద్యోగులు అన్ని అవకాశాలుగల ఉన్నతి వర్గంగా ఉండాలని ఎవరైనా కోరుతున్నట్లు నేను అనుకోను.

పన్నులద్వారా లభించే సమస్త ఆదాయాన్ని మింగేటట్లు కేంద్ర ఉద్యోగులకు హెచ్చుజీతభత్యాలు ఇవ్వాలన్న సూచన న్యాయమైన ప్రతిపాదన అనుకోను.

వేతనసంఘం రు 80 కనీసవేతనమని నిర్ణయించింది. అది బాగా సమర్థనీయంగాఉండటంమాత్రమేకాకుండా దేశంలోని పరిస్థితులదృష్ట్యా కొంచెం ఉదారంగా ఉన్నట్లుగూడా తోస్తుంది.

మరికా, గృహ తదితర భత్యాల కోసం నగరాలను పునర్వర్గీకరించాలన్న కోరిక న్యాయబద్ధంగా లేదు. 1961 జనాభా లెక్కలతో తిరువాత ఆ పని చేయటం సమంజసమైనపని. పెద్ద ఉద్యోగస్థుల జీతాలు, బ్యాంకులు, ఎల్. ఐ. సి. యస్. ఉద్యోగుల జీతాల కూడా లేవు. అని శ్రీ దేశాయ్ వివరించారు.

ఉద్యోగ వయఃపరిమితిని 55 సంవత్సరాలే ఉండాలన్న ప్రభుత్వనిర్ణయాన్ని సమర్థిస్తూ, ఆపరిమితిని 58 కు పెంచేటయితే నిరుద్యోగ పరిస్థితి మరి అధ్వాన్నం అవుతుందని ఆర్థికమంత్రి హెచ్చరించారు.

సెలవు జీతాల సంఖ్యను తగ్గించటాన్ని గురించి ప్రస్తావించి, భారతదేశంలో చాలా పండుగలు ఉన్నాయని మామూలుగా అంటుంటారని, ఆదివారం మినహా, సెలవులన్నిటికీ అన్ని శనివారాలు మనిషోజులుగా నిర్ణయించివేయడం సరికాదు అని పోలీడంతి గొడవ జరుగుతుందని, ఈ మార్పు ఫలితంగా సెలవు రెండున్నర గంటల పని మాత్రం అదనంగా చేరిందని శ్రీ మొరార్జీ దేశాయ్ తెలియజేశారు.

కర్నూలు, ఫిబ్రవరి 11: ఈ నెల 20, 22, 23 తేదీలలో ఇక్కడ జరుగనున్న ఆంధ్రప్రదేశ్ పశు ప్రదర్శన 28, 29 తేదీలకు వాయిదా పడిందని శ్రీ కె. విజయభాస్కరరెడ్డి ప్రకటిస్తున్నారు.

కంటెపూడి. ఎడ్లపాడు రోడ్డుపని

ఆర్థిక మంత్రిచే ప్రారంభోత్సవం

గుంటూరు, ఫిబ్రవరి 10: కంటెపూడి - ఎడ్లపాడు రోడ్డు నిర్మాణం పనికి ఆర్థికమంత్రి శ్రీ కొణిజేటి రోశయ్య ప్రారంభోత్సవం చేశారు. ఈ రోడ్డు నిర్మాణానికి రు. 8,87,000 అవుతుందని అంచనా. గుంటూరు రోడ్డుకు 18 మైళ్ళ దూరంలో ఈ పని ప్రారంభమైనది.

నందిగామ, గుడిపూడి గ్రామాలలో జరిగిన సభలో ఆర్థికమంత్రి ప్రసంగించారు. జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ పేడూరి బాగేశ్వరరావు హాజరయ్యారు. (వ్య. మి.)

నెల్లూరుజిల్లా శ్రీహరికోట దీవి అభివృద్ధికి కృషి

12 లక్షల ఖర్చుతో రస్తా: గవర్నర్ ప్రకటన

నెల్లూరు, ఫిబ్రవరి 18: నెల్లూరు పేట నుంచి శ్రీహరికోటకు రు 12 లక్షల ఖర్చుతో రోడ్డు నిర్మాణం త్వరలో ప్రారంభంకాగలదని గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ నేటి ఉపన్యాసంలో శ్రీహరికోట దీవిలోని కొత్తచేసు గ్రామంలో జరిగిన బహిరంగ సభలో చెప్పారు.

దీవిలోని ప్రజలు ఎక్కువ భూమి ఇవ్వమని కోరటంకంటే తమ ఆధీనంలో వున్న అటవీ సంపదను బాగా వృద్ధి చేసుకుని తాటి బారబంటి గృహ పరిశ్రమల ద్వారా ఆదాయం పెంపొందించుకోవాలని, బ్రిటీల్ శిల్పకళకు ఖరీదైన బట్టలు కొనుక్కునే బదులు వారసప్పాళ్లు ధరించటం మంచిదని సలహా ఇచ్చారు. స్వయంగా మగ్గాలు పెట్టుకుని తమ బట్టలు తామే తయారు తయారుచేసుకోవాలని సూచించారు.

పంచాయతీ అధ్యక్షులు శ్రీ సుర్నా ధరెడ్డి స్వాగత మిచ్చారు. శ్రీ ఈశ్వరవాళ్ళ వేణుగోపాలరెడ్డి నివేదిక పత్రం సమర్పించారు. శ్రీ సచార్ సమాధానమిస్తూ పనుకలడిన వర్గాలు, కులాలు, ప్రజల ఆర్థిక సాంఘిక అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. ఈ దీవిలో అభివృద్ధి పనులకు రు 6 లక్షలు మంజూరుచేశానని, ఇది చాలదని తాను గుర్తిస్తున్నానని, ప్రజలు ఓపికపట్టాలని సలహా ఇచ్చారు.

దీవిలోని స్త్రీలనుద్దేశించి సాంఘిక సంక్షేమశాఖ మరింత శ్రద్ధవహించాలని తగు సలహానిస్తూండాలని సూచించారు. పిల్లల ఉపయోగం నిమిత్తం రు 500 విరాళమిచ్చారు.

అటవీశాఖ ఉద్యోగులు తమ విధులు సక్రమంగా నిర్వర్తించి సందుకు వీరాస్వామి, పెంగమ్మ, మోతే, మరి ముస్తగిరికి బహుమతులిచ్చారు.

శ్రీహరికోటకు తిడమంచి బోటులో గవర్నరు దంపతులు వచ్చారు. శ్రేయోభులు డి. వెంకట సుబ్బయ్య, రామచంద్రరెడ్డి, వెంకటస్వామిరెడ్డి, స్వాగతమిచ్చారు. యూనాది కాలనీని గవర్నరు సందర్శించారు. అక్కడ పథకాలు ప్రదర్శించారు. వారి ప్రదర్శనాన్ని శ్రీ కె. విరభద్రరావు తర్జుమా చేశారు. శ్రీ సచార్ ఈ పథకాలు నిలదొక్కుకోవడానికి ఎస్టేట్లు పంచిపెట్టారు.

రామన్నపాలెంలో యూనాలిప్టస్ ప్లాన్ చూశారు. కొత్తగా రాతి సంగ్రహాన్ని దర్శించారు.

పాకుంట్రం తిరిగి తిడమ అంతులు సరాగారు. దారిలో శ్రీ వెంకట్రావు, శ్రీ మాణిక్యరెడ్డి వినతిపత్రాలు సమర్పించారు.

మీ అభిమాన తారలు, వెండితెర ప్రేయసీ ప్రియులు

నూతన్ - దేవానంద్

నవ వసంతాలలో, నవ్య రీతులలో విహరించిన

నర్మకొత్త హిందీ చిత్రం

కల్పనావారి

'మంజిల్'

మ్యూజిక్: S. D. బర్మన్.

మీ అభిమాన థియేటర్‌లో త్వరలో ఎదురుచూడుడు.

—భారత్ పిక్చర్స్ రిలీజ్

NVKRS





Printed and Published for Nageswara Rao Estates (private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor: S. Sambhuprasad. Phone: Madras 25144 & 21747; Hyderabad 5703.